



# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక

ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 132 పేజీలు : 8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : తాడేపల్లిగూడెం మంగళవారం 24 మార్చి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 132 PAGES : 8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : THADEPALLI GUDEM TUE 24 MARCH 2026 PRICE : 1/- RS

Simultaneously Published form : Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur

## ఇంధన భయం వద్దు..41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు



- ఎల్పీజీ అవసరాల్లో 60శాతం దిగుమతులపై ఆధారం
- గల్ఫ్ లోని భారతీయుల భద్రతకు ప్రాధాన్యం
- పశ్చిమాసియా నుంచి 3.75 లక్షల మంది భారతీయులను రప్పించాం
- ప్రపంచ ఆర్థిక వ్యవస్థలు, ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం
- మూడు వారాలుగా కొనసాగుతున్న ఘర్షణపై ప్రధాని ఆందోళన
- లోక్ సభలో మాట్లాడిన ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ

పెన్ పవర్ డెస్క్: పశ్చిమాసియాలో కొనసాగుతున్న యుద్ధ పరిస్థితులు ఆందోళన కలిగిస్తున్నప్పటికీ దేశానికి ఇంధన సరఫరాపై ఎలాంటి అంతరాయం రాకుండా కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. పార్లమెంట్? లో చేసిన ప్రకటనలో యుద్ధ ప్రభావాలను తగ్గించేందుకు నిరంతరం కృషి కొనసాగుతుందని, అన్ని రంగాల భాగస్వాములతో సమన్వయం చేస్తూ ప్రభావితులకు అవసరమైన మద్దతు అందిస్తున్నామని తెలిపారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ సరఫరా దేశవ్యాప్తంగా కొనసాగుతూనే ఉంటుందని అన్నారు.

మిగతా 2లో

## రోజుకు 1.5జీబీ డేటా వాడుకోమని ఇచ్చి.. డేటా మిగిల్తే మిడ్ నైట్‌కు మాయం చేయడం ఏంటి ?




పెన్ పవర్ డెస్క్:టెలికాం కంపెనీల డైలీ డేటా ప్లాన్స్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో గళమెత్తారు. టెలికాం కంపెనీలు డైలీ డేటా లిమిట్ ప్లాన్స్‌ను తీసుకొచ్చాయని.. డైలీ డేటా ప్లాన్స్ 1.5 జీబీ, 2జీబీ, 3జీబీ 24 గంటల వ్యాలిడిటీతో అందిస్తున్నాయని ఆయన గుర్తుచేశారు. ప్రతీ 24 గంటలకు ఈ రీఛార్జ్ ప్లాన్‌లో భాగంగా డేటా రీసెట్

మిగతా 2లో

- అనకాపల్లి జిల్లాలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు నేడు భూమిపూజ
- రాజయ్యపేటలో రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో ప్లాంట్ ఏర్పాటు
- హాజరైన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి, పవన్ కల్యాణ్, నారా లోకేశ్
- 2029 నుంచి ఉత్పత్తి ప్రారంభం లక్ష్యంగా నిర్మాణం




# ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్...

## శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి




పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్‌లో అనకాపల్లి జిల్లా నక్కపల్లి సమీపంలోని రాజయ్యపేటలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేస్తున్నారు. రూ. 1,35,964 కోట్ల భారీ పెట్టుబడితో ఏర్పాటు చేయనున్న ఆర్సెలార్ మిట్టల్ నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు నేటి సాయంత్రం భూమిపూజ నిర్వహించారు. రాష్ట్రంలో పారిశ్రామిక ప్రగతికి ఈ ప్లాంట్ కీలకం కానుంది. ఈ కార్యక్రమానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి, కేంద్ర సహాయమంత్రి శ్రీనివాస వర్మ, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, ఆర్సెలార్ మిట్టల్ అధినేత లక్ష్మీ మిట్టల్, కంపెనీ ప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరయ్యారు. అనంతరం వారు శిలాఫలకం ఆవిష్కరించారు. అంతకుముందు, స్టీల్ ప్లాంట్ నిర్మాణ నమూనాను లక్ష్మీ మిట్టల్.. సీఎం చంద్రబాబు, కేంద్ర మంత్రి కుమారస్వామికి వివరించారు. అనంతరం, నేతలందరూ ప్లాంట్ స్థలంలో ఏర్పాటు చేసిన ఎక్స్‌పీరియన్స్ జోన్‌ను సందర్శించారు. రాజయ్యపేటలో నిర్మిస్తున్న ఈ ప్లాంట్ ద్వారా ఏడాదికి 17.8 మిలియన్

మిగతా 2లో

### 20 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ ను తీసుకొచ్చాం...

# ఇదీ మా స్పీడు

- అనకాపల్లిలో ఆర్సెలర్ మిట్టల్ ఉక్కు కర్మాగారానికి శంకుస్థాపన
- లక్ష మందికి ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు కల్పనే లక్ష్యం
- రెండు దశల్లో 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి చేయనున్న పరిశ్రమ
- 20 నెలల్లోనే ప్రాజెక్టును సాకారం చేశామన్న ముఖ్యమంత్రి చంద్రబాబు
- స్టీల్ ప్లాంట్‌తో పాటు రూ.11,198 కోట్లతో క్యాప్టివ్ పోర్టు, ప్రత్యేక రహదారి నిర్మాణం



పెన్ పవర్ డెస్క్:ఉత్తరాంధ్ర అభివృద్ధిలో మరో చారిత్రక అధ్యాయానికి శ్రీకారం చుట్టారు. అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రపంచ ప్రఖ్యాత ఆర్సెలర్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ఇండియా (ఆవీ/చీూ ×అంఱు) ఏర్పాటు చేయనున్న భారీ ఉక్కు కర్మాగారానికి ముఖ్యమంత్రి చంద్రబాబు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ ప్రాజెక్ట్ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మంది యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ఆయన ప్రకటించారు. కేవలం 20 నెలల వ్యవధిలోనే 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో ఈ భారీ ప్రాజెక్టును సాకారం చేసి చూపించామని చంద్రబాబు అన్నారు. ఇది కేవలం స్టీల్ ప్లాంట్ కాదని, భవిష్యత్తులో ఓ స్టీల్ సిటీకి పునాది అని ఆయన అభివర్ణించారు.

**స్టీల్ ప్లాంట్ కాదు.. స్టీల్ సిటీ**

రెండు దశల్లో నిర్మితమయ్యే ఈ ఉక్కు పరిశ్రమ ద్వారా ఏటా 17.8 మిలియన్ టన్నుల ఉక్కు ఉత్పత్తి అవుతుందని ముఖ్యమంత్రి వివరించారు. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 11,198 కోట్ల వ్యయంతో క్యాప్టివ్ పోర్టు కూడా నిర్మిస్తున్నట్లు తెలిపారు. పరిశ్రమకు అవసరమైన ముడి ఇనుము సరఫరా కోసం ప్రత్యేక పైప్‌లైన్, జాతీయ రహదారిని అనుసంధానిస్తూ

మిగతా 2లో

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

### డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన

- 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ప్రకటన
- రెండు రోజులుగా ఇరాన్, అమెరికా మధ్య జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని వెల్లడి
- ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై దాడులు ఆపేస్తున్నామని ప్రకటన



పెన్ పవర్ డెస్క్:పశ్చిమాసియాలో యుద్ధానికి తాత్కాలికంగా బ్రేక్ పడింది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ సంచలన ప్రకటన చేశారు. ఇరాన్‌పై యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నామని ఆయన తన ట్రూత్ సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. 5 రోజుల పాటు యుద్ధాన్ని నిలిపివేస్తున్నామని వెల్లడించారు. ఇరాన్ విద్యుత్ కేంద్రాలపై

మిగతా 2లో

## 'రీల్' లైఫ్‌లోనైనా సీఎం అవుతా.. రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా



- వెండి తెరపై సీఎం రోల్ పోషించాలని ఉందన్న మల్లారెడ్డి
- తాను, రేవంత్ రెడ్డి అన్నదమ్ములమేనని వ్యాఖ్య
- 'ఉస్తాద్ భగత్ సింగ్'లో తనకు విలన్ ఆఫర్ వచ్చిందని వెల్లడి

మిగతా 2లో



## చంద్రబాబు విధానాలు భరోసానిచ్చాయి...

### ఇది లక్షల ఉద్యోగాలు కల్పించే గ్రోత్ ఇంజిన్

- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందన్న లక్ష్మీ మిట్టల్
- ఈ ప్రాంతానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని వెల్లడి
- సీఎం చంద్రబాబు పారిశ్రామిక విధానాలపై ప్రశంసలు

పెన్ పవర్ డెస్క్:అనకాపల్లి జిల్లా పాయకరావుపేటలో ప్రతిపాదిత ఆర్సెలార్ మిట్టల్-నిప్పన్ స్టీల్ ప్లాంట్‌కు సోమవారం శంకుస్థాపన జరిగింది. ఈ సందర్భంగా ఆ సంస్థ ఎగ్జిక్యూటివ్ చైర్మన్ లక్ష్మీ ఎన్ మిట్టల్ మాట్లాడుతూ,

మిగతా 2లో

### వాలంటీర్ల సాయంతో భూ కబ్జాకు యత్నించారంటూ

## వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు



- టీడీపీ కేంద్ర కార్యాలయంలోని గ్రీవెన్స్‌కు వెల్లువెత్తిన భూ బాధితులు
- పీర్ల చావిడి మాన్యం, అసైన్డ్ భూములను సైతం వదలని అక్రమార్కులు
- అధికారులు, పోలీసులు నిందితులకు కొమ్ముకాస్తున్నారని బాధితుల ఆరోపణ
- ఫిర్యాదులను స్వీకరించి, న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన నేతలు

పెన్ పవర్ డెస్క్:తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావినతుల స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమం భూ బాధితుల ఆవేదనలతో నిండిపోయింది. గత ప్రభుత్వంలోని వైసీపీ నేతలు,

మిగతా 2లో

### పోలీసుల తీరుపై అంబటి ధ్వజం.. అవసరమైతే

## సుప్రీంకోర్టుకు వెళతానని హెచ్చరిక

- 7 గంటల పాటు తన ఆస్తులపై దాడి చేసి విధ్వంసం సృష్టించారన్న అంబటి
- దాడి చేసిన వారికి స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని విమర్శ
- తనను మాత్రం 18 రోజులు జైలుకు పంపారని మండిపాటు
- ఈ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని డిమాండ్



పెన్ పవర్ డెస్క్:తన నివాసం, కార్యాలయంపై జరిగిన దాడి ఘటనలో పోలీసుల వ్యవహారశైలిని నిరసిస్తూ మాజీ మంత్రి, వైసీపీ నేత అంబటి రాంబాబు సంచలన నిర్ణయం తీసుకున్నారు. జనవరి 31న సుమారు 7 గంటల పాటు

మిగతా 2లో

## నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు



- అనకాపల్లిలో ఆర్సెలార్ మిట్టల్ స్టీల్ ప్లాంట్‌కు శంకుస్థాపన
- రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో రానున్న పరిశ్రమ
- సీఎం చంద్రబాబు నాయకత్వంపై కేంద్రమంత్రి కుమారస్వామి ప్రశంసలు
- ఈ ప్లాంట్ కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కృషి ఉందని కితాబు విశాఖ స్టీల్ ప్లాంట్‌ను ఆదుకుంటామని స్పష్టమైన హామీ

మిగతా 2లో




# ప్రపంచాన్ని వణికిస్తున్న చమురు మంటలు

ఇరాన్‌పై అమెరికా తీసుకున్న తాజా సైనిక-రాజకీయ చర్యలు, వాటి తర్వాత చోటుచేసుకున్న పరిణామాలు ప్రపంచ రాజకీయాల్లో ఒక కీలక మలుపును సూచిస్తున్నాయి. ప్రారంభ దశలో ఈ ఘర్షణను "త్వరగా ముగిసే పరిమిత యుద్ధం"గా భావించిన అమెరికా వ్యూహకర్తలు, ఇప్పుడు దీర్ఘకాలిక సంఘర్షణ, గ్లోబల్ ఆర్థిక ప్రభావాలు, మిత్ర దేశాలపై ఒత్తిడి వంటి అనేక సంక్లిష్టతలను ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం కోసం పూర్వాపరాలు, వ్యూహపరమైన అంచనాలు, ప్రస్తుత పరిస్థితులు అన్నీ విశ్లేషణకు వస్తాయి. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేపట్టిన విధానం "శక్తి ప్రదర్శన ద్వారా వేగవంతమైన ఫలితం" అనే సిద్ధాంతంపై ఆధారపడి ఉంది. 2025లో ఇరాన్ అణు కేంద్రాలపై దాడులు, 2026లో వ్యూహాత్మక మౌలిక వసతులపై లక్ష్యబద్ధ దాడులు, మరియు "మ్యాక్సిమమ్ ప్రెషర్" విధానం? కలిసి ఇరాన్‌ను బలహీన పరచి త్వరగా వెనక్కి తగ్గిస్తుందని అమెరికా భావించింది. ట్రంప్ పలు సందర్భాల్లో ఇరాన్ సైనిక సామర్థ్యాన్ని "తగ్గించాం, దాదాపు నిర్వీర్యం చేశాం" అని ప్రకటించడం కూడా ఈ అంచనాలకే సంకేతం. కానీ వాస్తవ పరిస్థితి పూర్తిగా భిన్నంగా మారింది. ఇరాన్ ప్రత్యక్ష యుద్ధానికి మాత్రమే కాకుండా అసమాన యుద్ధ వ్యూహాలకు ప్రసిద్ధి. హోర్ముజ్ జలసంధిని మూసివేయడం, గల్ఫ్ దేశాలపై పరోక్ష దాడులు, మిత్ర దేశాల ఆర్థిక వ్యవస్థలను లక్ష్యంగా చేసుకోవడం వంటి చర్యల ద్వారా అది ప్రతిస్పందించింది. ప్రపంచ చమురు సరఫరాలో సుమారు 20% ఈ మార్గం ద్వారా జరుగుతుండటంతో, ఈ మార్గం మూసివేత ప్రపంచ మార్కెట్లను కుదిపేసింది అమెరికా మొదట భావించిన కీలక అంచనా?ఇరాన్ నాయకత్వంపై దాడి చేస్తే దేశం వెనక్కి తగ్గుతుందన్నది. కానీ ఇరాన్ రాజకీయ వ్యవస్థ వ్యక్తి ఆధారితమైనది కాదు; అది సిద్ధాంత ఆధారిత వ్యవస్థ. ఖమేని వంటి నాయకుడిని లేదా సైనిక నాయకులను లక్ష్యంగా చేసుకున్నా, వ్యవస్థ కొనసాగుతుంది. అంతేకాక, ఇరాన్‌లో "బాహ్య శత్రువు" భావన ప్రజలను ఒకే జెండా కింద చేర్చే సామర్థ్యం కలిగి ఉంది. అందువల్ల నాయకత్వంపై దాడులు దేశాన్ని బలహీన పరచడంలో కంటే ప్రతిఘటనను పెంచే అవకాశమే ఎక్కువ. అమెరికా మరో పెద్ద పొరపాటు?ఈ ఘర్షణ కాల వ్యవధిపై చేసిన అంచనా. ప్రారంభంలో ఇది కొన్ని రోజులు లేదా వారాల్లో ముగిసే ఘర్షణగా భావించ బడింది. కానీ ఇది నాలుగు వారాలకు పైగా కొనసాగుతూ, మరింత తీవ్రతరమవుతోంది. విశ్లేషకుల అభిప్రాయం ప్రకారం, "త్వరగా ముగుస్తుంది" అన్న భావన ఇప్పుడు పూర్తిగా చెదిరి పోయింది. దీర్ఘకాలిక యుద్ధం వైపు పరిస్థితి మళ్లింది. చమురు ధరల విషయంలో కూడా అమెరికా అంచనాలు తప్పి పోయాయి. యుద్ధం ప్రారంభానికి ముందు బ్యారెల్‌కు సుమారు వి70 ఉన్న చమురు ధరలు, ఇప్పుడు వి100?వి113 స్థాయికి చేరుకున్నాయి. ఇది కేవలం ఇంధన రంగానికే పరిమితం కాకుండా, ప్రపంచ వ్యాప్తంగా ద్రవ్యోల్బణం, ఉత్పత్తి ఖర్చులు, రవాణా ఖర్చులు పెరగడానికి దారితీసింది. ఈ సంక్షోభం 1970ల ఎనర్జీ షాక్‌లను తలపించే స్థాయికి చేరే ప్రమాదం ఉంది. అమెరికా వ్యూహకర్తలు దీర్ఘకాలంలో చమురు ధరలు తగ్గుతాయని కూడా భావించారు. ఇరాన్ ప్రభావాన్ని తగ్గిస్తే "టెరర్ ప్రీమియం" తగ్గి ధరలు పడిపోతాయని వాదనలు వినిపించాయి. కానీ తక్షణ ప్రభావం పూర్తిగా వ్యతిరేకంగా వచ్చింది?మార్కెట్లలో అనిశ్చితి పెరిగి ధరలు మరింత పెరిగాయి. మిత్ర దేశాల అంశంలో కూడా అమెరికా వ్యూహం చిక్కుల్లో పడింది. యూరప్ వంటి దేశాలు ఇంధన దిగుమతులపై ఎక్కువగా ఆధార పడటంతో, ఈ సంక్షోభం వారికి తీవ్రమైన ఆర్థిక ఒత్తిడిని తెచ్చింది. గ్యాస్ ధరలు రెట్టింపు కావడం, పరిశ్రమలపై ప్రభావం, వ్యవసాయ రంగంలో ఇన్‌పుట్ ఖర్చుల పెరుగుదల?కలిసి ప్రపంచ ఆర్థిక వ్యవస్థను కుదిపేస్తున్నాయి. అమెరికా మిత్ర దేశాలకు మరో సమస్య భద్రతా పరమైనది. ఇరాన్ స్పష్టంగా హెచ్చరించింది?అమెరికా మద్దతు ఇచ్చే దేశాలపై కూడా దాడులు చేస్తామని. గల్ఫ్ ప్రాంతంలో ఉన్న అమెరికా సైనిక స్థావరాలు, ఆయిల్ సదుపాయాలు లక్ష్యంగా మారే అవకాశం ఉంది. దీని వల్ల మిత్ర దేశాలు "అమెరికా నిర్ణయాల భారం" మోయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇక ఆర్థికంగా కూడా అమెరికా తానే ఒత్తిడిని ఎదుర్కొంటోంది. పెట్రోల్ ధరలు పెరగడం, స్టాక్ మార్కెట్లలో అనిశ్చితి, వడ్డీ రేట్లపై ఒత్తిడి? కలిసి దేశీయ ఆర్థిక వ్యవస్థపై ప్రభావం చూపుతున్నాయి. అంతేకాక, దీర్ఘకాల యుద్ధం జరిగితే అమెరికా సైనిక ఖర్చులు కూడా పెరిగే అవకాశం ఉంది. ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిన అంశం ఇక్కడ స్పష్టమవుతుంది. ఇరాన్ కేవలం ఒక దేశం మాత్రమే కాదు; అది ఒక ప్రాంతీయ ప్రభావ వ్యవస్థ. హిజ్బుల్లా, హూతీలు, షియా మిలీషియాలు వంటి మిత్ర బలగాల ద్వారా పరోక్ష యుద్ధాన్ని కొనసాగించే సామర్థ్యం ఉంది. ఈ "మల్టీ-లేయర్డ్ వార్ స్ట్రాటజీ"ను అమెరికా పూర్తిగా అంచనా వేయలేక పోయింది. ట్రంప్ ప్రభుత్వం మూడు ప్రధాన అంచనాల్లో పొరపాటు చేసింది. మొదటిది?త్వరగా ముగిసే యుద్ధం అనే అంచనా. రెండవదినాయకత్వంపై దాడి చేస్తే ఇరాన్ వెనక్కి తగ్గుతుందనే భావన. మూడవది?చమురు ధరలు మరియు గ్లోబల్ మార్కెట్లపై ప్రభావాన్ని తక్కువగా అంచనా వేయడం. ప్రస్తుత పరిస్థితి చూస్తే, ఇది పరిమిత యుద్ధం నుండి విస్తృత ప్రాంతీయ ఘర్షణగా మారే ప్రమాదం కనిపిస్తోంది. హోర్ముజ్ జలసంధి సమస్య పరిష్కారం కాకపోతే, చమురు సరఫరా మరింత క్షీణించి, ప్రపంచ ఆర్థిక వ్యవస్థపై తీవ్రమైన ప్రభావం చూపే అవకాశముంది.అందువల్ల "అమెరికా ఇరాన్‌ను తక్కువ అంచనా వేసిందా?" అనే ప్రశ్నకు సమాధానం?అవును, వ్యూహాత్మకంగా కొన్ని కీలక అంశాల్లో తక్కువ అంచనా వేసింది అని చెప్పాలి. అయితే ఈ ఘర్షణ ఇంకా ముగియలేదు; తదుపరి పరిణామాలు అమెరికా వ్యూహం ఎంతవరకు మారుతుందో, ప్రపంచ శక్తి సమీకరణాలు ఎలా మారుతాయో నిర్ణయిస్తాయి.

## ఇంధన భయం వద్దు..41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు

- మొదటి పేజి తరువాయి

సామాన్యులపై వీటి ప్రభావం ఉండకుండా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రధాని చెప్పారు. దేశ అవసరాల్లో సుమారు 60 శాతం ఎల్పీజీ దిగుమతులపై ఆధారపడుతున్నప్పటికీ సరఫరా అనిశ్చిత పరిస్థితుల్లో దేశీయ వినియోగానికి ప్రాధాన్యం ఇస్తూ ఉత్పత్తిని పెంచుతున్నామని వెల్లడించారు.

**3.75 లక్షల మంది స్వదేశానికి రప్పించాం**

గల్ఫ్ దేశాల్లో ఉన్న భారతీయుల భద్రతకు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యమిస్తున్నామని స్పష్టం చేశారు. యుద్ధం ప్రారంభమైనప్పటి నుంచి భారతీయులకు నిరంతర సహాయం అందిస్తూ ఇప్పటివరకు 3.75 లక్షల మందిని స్వదేశానికి రప్పించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో పలు దేశాధినేతలతో కూడా చర్చలు జరిపినట్లు, భారతీయుల భద్రతపై వారు హామీ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ ఘర్షణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని, అందుకే త్వరిత పరిష్కారం కోసం ప్రపంచ దేశాలు పిలుపునిస్తున్నాయని ప్రధాని పేర్కొన్నారు.

**53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక నిల్వలు**

ఇంధనం భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమని, పశ్చిమాసియా దేశాలు ప్రధాన వనరుగా కొనసాగుతున్నాయని తెలిపారు. సరఫరా నిరంతరత కోసం పలు దేశాలతో నిరంతర సంప్రదింపులు కొనసాగుతున్నాయని చెప్పారు. హర్మ్యాజ్ జలసంధి మార్గంలో చిక్కు కున్న భారత నౌకలు సురక్షితంగా తిరిగి చేరాయని వెల్లడించారు. దేశానికి 53 లక్షల మెట్రిక్ టన్నుల వ్యూహాత్మక చమురు నిల్వలు సిద్ధంగా ఉన్నాయని, 41 దేశాల నుంచి ఇంధన దిగుమతులు జరుపుతున్నామని తెలిపారు.

**ప్రపంచంపై యుద్ధ ప్రభావం**

గత మూడు వారాలుగా కొనసాగుతున్న ఈ ఘర్షణ ప్రపంచ ఆర్థిక వ్యవస్థతో పాటు ప్రజల జీవితాలపై తీవ్ర ప్రభావం చూపుతోందని ప్రధాని తెలిపారు. ఈ పరిస్థితుల్లో త్వరిత పరిష్కారం కోసం ప్రపంచ దేశాలు పిలుపునిస్తున్నాయని పేర్కొన్నారు.

## రోజుకు 1.5జీబీ డేటా వాడుకోమని ఇచ్చి.. డేటా మిగిలితే మిడ్ నైట్‌కు మాయం చేయడం ఏంటి ?

- మొదటి పేజి తరువాయి

అవుతుందని.. అయితే మిగిలిపోయిన డేటా మిడ్ నైట్‌కు ఎక్స్‌పైరీ అయిపోతుందని ఆయన వివరించారు. ఆ మిగిలిపోయిన డేటాకు ఎలాంటి రిఫండ్ ఉండదని చెప్పారు.

ఇదేదో పొరపాటున జరుగుతుంది కాదని.. ఇది టెలికాం కంపెనీల పాలసీ అని తెలిపారు. అవసరం ఉన్నా లేకపోయినా వాడుకోవాలని లేకపోతే మిడ్ నైట్?కు వ్యాలిడిటీ అయిపోతుందని.. ప్రస్తుతం ఇండియాలో మొబైల్ డేటాను టెలికాం కంపెనీలు ఇలా అందిస్తున్నాయని చెప్పారు. మిగిలిపోయిన.. వాడుకోని డేటాకు డబ్బులెందుకు కట్టాలని.. వాడుకోని డేటాను ట్రాన్స్?ఫర్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అలా జరిగితేనే.. రీఛార్జ్ చేసుకున్న కస్టమర్లకు న్యాయం జరుగుతుందని.. వాళ్లు కడుతున్న డబ్బుకు విలువ ఉంటుందని ఆప్ ఎంపీ రాఘవ్ చద్దా రాజ్యసభలో వాదించారు. ఈ అంశంపై ఆయన వాదనతో నెటిజన్లు ఏకపక్షంగా ఏకీభవించారు. ఉదాహరణలతో సహా ఆయన వాదనను బలపరిచారు. ఒక కిరాణా షాపుకు వెళ్లి ఒక కిలో పంచదార కొన్నామనుకుందాం. ఆ కిలో పంచదారలో 800 గ్రాములు మాత్రమే వాడుకున్నాం. ఇంకా నా దగ్గర మిగిలిపోయిన 200 గ్రాముల పంచదారను అర్ధరాత్రి వచ్చి కిరాణా షాపు యజమాని తిరిగి తీసుకుపోదని.. టెలికాం కంపెనీల తీరు మాత్రం ఇందుకు భిన్నంగా ఉందని నెటిజన్లు చెప్పారు. టెలికాం కంపెనీల డైలీ డేటా లిమిట్?పై వినియోగదారుల నుంచి గతంలోనూ తీవ్ర అభ్యంతరాలు వచ్చాయి. అయినప్పటికీ టెలికాం కంపెనీలు డైలీ డేటా వినియోగంపై 24 గంటల వ్యాలిడిటీ మాత్రమే ఇచ్చాయి. రోజుకు ఇంత అని ఆఫర్ చేసిన డేటాను వినియోగదారుడు వాడుకోకపోతే అది అతని సమస్య అని, తమకు ఏం సంబంధం ఉందని.. ఎందుకు ఆ డేటాను యాడ్ చేయాలనే రీతిలో టెలికాం కంపెనీలు వ్యవహరిస్తున్నాయి.

# 20 నెలల్లోనే ఆర్సెలర్ మిట్టల్ ను తీసుకొచ్చాం... ఇదీ మా స్పీడు

- మొదటి పేజి తరువాయి

నాలుగు లైన్ల రహదారి నిర్మాణం కూడా చేపట్టనున్నట్లు వెల్లడించారు. 2028 నాటికి ప్లాంట్‌లో మొదటి దశ ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని, 2030 జూన్ నాటికి మొదటి బ్లాస్ట్ ఫర్నేస్, అదే ఏడాది డిసెంబరు నాటికి రెండో బ్లాస్ట్ ఫర్నేస్ నిర్మాణం పూర్తి చేస్తారని కార్యాచరణను వివరించారు. ఈ ప్రాజెక్టుతో ఉక్కు ఉత్పత్తి మాత్రమే కాకుండా విద్య, వైద్యం, ఉద్యోగాలతో ఈ ప్రాంత రూపురేఖలే మారిపోతాయని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు.

**20 నెలల్లోనే సాధించాం**

దేశంలోనే అత్యంత వేగంగా భూసేకరణ, అనుమతులు ఇచ్చి ఈ ప్రాజెక్టును పట్టాలెక్కించిన ఘనత ఆంధ్రప్రదేశ్‌కే దక్కుతుందని చంద్రబాబు అన్నారు. పారిశ్రామిక అనుకూల ప్రభుత్వం, నైపుణ్యం కలిగిన మానవ వనరులు ఏపీ సొంతమని చెప్పారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కేవలం 20 నెలల్లోనే రాష్ట్రానికి రూ.20.35 లక్షల కోట్ల పెట్టుబడులు ఆకర్షించగలిగామని తెలిపారు. ఈ ప్రాజెక్టు సాకారంలో కీలక పాత్ర పోషించిన ఆదిత్య మిట్టల్, మంత్రి నారా లోకేష్‌ను ఆయన అభినందించారు. పరిశ్రమ ఏర్పాటుకు భూములను త్యాగం చేసిన రైతులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

**విశాఖ కేంద్రంగా ఆర్థిక ప్రగతి**

ఈ ప్రాజెక్టుతో విశాఖ ఎకనామిక్ రీజియన్.. నాలెడ్జ్ ఎకానమీ, పోర్టులు, స్టీల్, డేటా సెంటర్లు, ఐటీకి కీలక కేంద్రంగా మారుతుందని సీఎం పేర్కొన్నారు. ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ రాబోతోందని, దీని ద్వారా 15 బిలియన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి రావడం దేశంలో ఇదే తొలిసారని గుర్తుచేశారు. టీసీఎస్, కాగ్నిజెంట్, రిలయన్స్, బీపీసీఎల్ వంటి దిగ్గజ సంస్థలు రాష్ట్రంలో పెట్టుబడులు పెడుతున్నాయని తెలిపారు.

ఉత్తరాంధ్ర రేర్ ఎర్త్ మినరల్ హబ్‌గా మారుతుందని, పరిశ్రమలకు అవసరమైన నీటిని పోలవరం ద్వారా అందిస్తామని హామీ ఇచ్చారు. కొత్తగా మూలపేట పోర్టు, జూలైలో ప్రారంభం కానున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం వంటివి ఉత్తరాంధ్ర అభివృద్ధిని పరుగులు పెట్టిస్తాయని అన్నారు.

**స్థానిక యువతకే తొలి ప్రాధాన్యం**

ఆర్సెలర్ మిట్టల్ పరిశ్రమను ప్రభుత్వ ప్రాజెక్టుగా భావించి, నిర్మాణ పనులు వేగంగా పూర్తయ్యేందుకు పూర్తి సహకారం అందిస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. భూములు త్యాగం చేసిన రైతులకు అండగా నిలవాలని కంపెనీ యాజమాన్యాన్ని కోరారు.

ముఖ్యంగా, ఈ పరిశ్రమలో తొలి ప్రాధాన్యంగా అనకాపల్లి జిల్లా యువతకు ఉద్యోగాలు కల్పించాలని ఆయన సూచించారు. స్థానిక యువతలో నైపుణ్యాభివృద్ధి కోసం సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నందుకు కంపెనీకి ధన్యవాదాలు తెలిపారు. 'వన్ ఫ్యామిలీ వన్ ఎంటర్‌ప్రెన్యూర్' నినాదాన్ని రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా విజయవంతం చేస్తామని పునరుద్ఘాటించారు.

# నారా లోకేశ్ తండ్రికి తగ్గ తనయుడు అనిపించుకున్నారు

ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగంలో ఒక చారిత్రాత్మక ఘట్టానికి తెరలేచింది. అనకాపల్లి జిల్లా నక్కపల్లి మండలం వద్ద ప్రపంచ ప్రఖ్యాత ఉక్కు దిగ్గజం ఆర్సెలర్ మిట్టల్ నిప్పాన్ స్టీల్ (ఏఎంఎన్ఎస్) ఏర్పాటు చేయనున్న భారీ సమీకృత ఉక్కు కర్మాగారానికి సోమవారం ఘనంగా శంకుస్థాపన జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. సుమారు రూ.1.35 లక్షల కోట్ల భారీ పెట్టుబడితో, దేశంలోనే అతిపెద్ద గ్రీన్‌ఫీల్డ్ ప్రాజెక్టుగా ఇది రూపుదిద్దుకోనుంది. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, కేంద్ర సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ, ఆర్సెలర్ మిట్టల్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ లక్ష్మీ నివాస్ మిట్టల్, ఏఎంఎన్ఎస్ ఇండియా ఛైర్మన్ ఆదిత్య మిట్టల్, పలువురు రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

**చంద్రబాబు పాలన అద్వితీయం**

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో కేంద్ర మంత్రి హెచ్‌డీ కుమారస్వామి ప్రసంగిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుచూపు, అపారమైన పరిపాలనా అనుభవం, పారిశ్రామిక అభివృద్ధి పట్ల ఆయనకున్న నిబద్ధత వల్లే ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అత్యంత ప్రగతిశీల, పెట్టుబడులకు అనువైన రాష్ట్రంగా నిలిచింది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్‌తో కలిసి వారి నాయకత్వం అద్వితీయంగా రాణిస్తోంది. తండ్రికి తగ్గ తనయుడిగా నారా లోకేశ్ కూడా నిరూపించుకుంటున్నారు. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాల్చడంలో లోకేశ్ కీలక పాత్ర పోషించారు" అని అన్నారు. ఈ భారీ ప్రాజెక్టు కోసం అనకాపల్లిని ఎంచుకోవడం రాష్ట్ర ప్రభుత్వ వ్యూహాత్మక దార్శనికతకు నిదర్శనమని కొనియాడారు.

**దేశ ప్రగతిలో భాగస్వామ్యం**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో భారత్ పారిశ్రామిక పునరుజ్జీవనంలో కొత్త శకంలోకి ప్రవేశించిందని కుమారస్వామి పేర్కొన్నారు. "ప్రధాని మోదీ రూపకల్పన చేసిన 'వికసిత్ భారత్ 2047', 'ఆత్మనిర్భర్ భారత్' లక్ష్యాల్లో భాగంగా దేశీయ ఉత్పాదన గణనీయంగా పెరగాలి. జాతీయ ఉక్కు వినియోగ విధానాన్ని అనుసరించి దేశవ్యాప్తంగా ఉక్కు ఉత్పాదనను పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. ఆర్సెలర్ మిట్టల్-నిప్పన్ స్టీల్ పరిశ్రమ ఏపీకి రావడంతో ఈ ప్రాంతంలో స్టీల్ ఎకోసిస్టమ్ సాకారమైంది" అని వివరించారు. ఈ ప్రాజెక్టు ఉక్కు ఉత్పాదనకు, ఎంఎస్ఎంఈలకు, ఉద్యోగ కల్పనకు ఒక చోదక శక్తిగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

**విశాఖ ఉక్కుపై స్పష్టమైన హామీ**

ఇదే వేదికపై నుంచి విశాఖపట్నం స్టీల్ ప్లాంట్ (=×చీూ) పునరుద్ధరణపై కేంద్ర మంత్రి కుమారస్వామి స్పష్టమైన హామీ ఇచ్చారు. "వైజాగ్ స్టీల్ ప్లాంట్‌ను స్థిరీకరించి, గాడిలో పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే రూ.11,440 కోట్లకు పైగా ఆర్థిక సహాయాన్ని అందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబు, రాష్ట్ర ప్రభుత్వంతో కలిసి ఆర్ఐఎన్ఎల్‌ను బలోపేతం చేయడానికి, ఉక్కు రంగంలో దాని పూర్వ వైభవాన్ని తీసుకురావడానికి కేంద్రం కట్టుబడి ఉంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమష్టి కృషితో ఆ సంస్థను తిరిగి వృద్ధి పథంలో నిలుపుతాం" అని ఆయన స్పష్టం చేశారు.

**లక్ష మందికి ఉపాధి.. ప్రాంతీయ అభివృద్ధి**

ఈ ప్రాజెక్టును 5,400 ఎకరాల విస్తీర్ణంలో రెండు దశల్లో అభివృద్ధి చేయనున్నారు. పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే 17.8 మిలియన్ టన్నుల వార్షిక ఉత్పాదక సామర్థ్యంతో పనిచేస్తుంది. దీని ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉపాధి అవకాశాలు లభిస్తాయని అంచనా. ఈ ప్రాజెక్టుకు అనుబంధంగా రూ.11,000 కోట్లకు పైగా పెట్టుబడితో 50 మిలియన్ టన్నుల సామర్థ్యంతో క్యాప్టివ్ పోర్టును కూడా నిర్మించనున్నారు. ఇది మరో 6,000 మందికి ఉపాధి కల్పిస్తుంది. ఈ ప్లాంట్ స్థానిక యువతకు ఉపాధి కల్పించడమే కాకుండా, అనుబంధ పరిశ్రమలు, ఎంఎస్ఎంఈలను బలోపేతం చేసి ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థకు ఊతమిస్తుందని కుమారస్వామి విశ్వాసం వ్యక్తం చేశారు. ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసి ఉత్పాదన ప్రారంభించాలని ఆకాంక్షిస్తూ తన ప్రసంగాన్ని ముగించారు.

# వాలంటీర్ల సాయంతో భూ కబ్జాకు యత్నించారంటూ వైసీపీ నేతలపై గ్రీవెన్స్ లో ఫిర్యాదు

- మొదటి పేజి తరువాయి

కొందరు అధికారులు, వాలంటీర్ల సాయంతో తమ భూములను కబ్జా చేశారని, రికార్డులను తారుమారు చేసి తమను రోడ్డున పడేశారని పలువురు బాధితులు కన్నీటిపర్యంతమయ్యారు. మాజీ మంత్రి, ఏపీ ఉమెన్స్ కో-ఆపరేటివ్ ఫైనాన్స్ కార్పొరేషన్ ఛైర్మన్ పీతల సుజాత, ఏపీఈడబ్ల్యూఐడీసీ ఛైర్మన్ ఎస్. రాజశేఖర్ బాధితుల నుంచి అర్జీలు స్వీకరించి, వారికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

**వాలంటీర్లతో కలిసి భూమిని బ్లాక్ లిస్ట్‌లో పెట్టించారు**

అనంతపురం జిల్లా గుత్తి మండలం కొజ్జేపల్లి గ్రామానికి చెందిన పెద్ద శ్రీనివాసులు తన గోడును వెళ్లబోసుకున్నారు. మార్నెపాలెం గ్రామంలో సర్వే నెం. 4-3లో తనకు వారసత్వంగా సంక్రమించిన 7.44 ఎకరాల భూమి ఉందని తెలిపారు. గత ప్రభుత్వంలో వైసీపీకి చెందిన కొందరు స్థానిక నేతలు వాలంటీర్లతో కలిసి తన భూమిని అక్రమంగా బ్లాక్ లిస్ట్‌లో పెట్టించారని ఆరోపించారు. తన భూమిని వేరే సర్వే నంబర్‌లోకి మార్చి, తప్పుడు రికార్డులు సృష్టించారని, దీనిపై అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా న్యాయం జరగలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ అక్రమాలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుని, తన భూమిని తనకు ఇప్పించాలని ఆయన నేతలను కోరారు.

**పీర్ల చావిడి మాన్యం భూమి కబ్జా**

నంద్యాల జిల్లా బనగానపల్లె మండలం కానాల గ్రామానికి చెందిన అబ్దుల్ మజీద్, తమ గ్రామంలోని పీర్ల చావిడికి చెందిన 4.40 ఎకరాల మాన్యం భూమిని ఓ వ్యక్తి కబ్జా చేశాడని ఫిర్యాదు చేశారు. పూర్వం నుంచి తమ పూర్వీకులు ఈ భూమిని సాగు చేస్తూ వచ్చే ఆదాయంతో పీర్ల చావిడి పండుగ నిర్వహించేవారని, కానీ ఇప్పుడు భూమి కబ్జాకు గురికావడంతో సొంత ఖర్చులతో, భక్తుల చందాలతో పండుగ నిర్వహించడం భారంగా మారిందని వాపోయారు.

**9 సెంట్ల స్థలం కోసం దాడి.. కాళ్లు విరగ్గొట్టారు**

కృష్ణా జిల్లా చల్లపల్లి మండలం రామానగరం గ్రామానికి చెందిన దాసు రామకృష్ణ, తనపై జరిగిన దాడిని వివరిస్తూ కన్నీటిపర్యంతమయ్యారు. తనకు చెందిన 9 సెంట్ల స్థలాన్ని ఆక్రమించుకునే ఉద్దేశంతో కొందరు వ్యక్తులు తనపై దాడి చేసి రెండు కాళ్లూ విరగ్గొట్టారని, మైనర్ బాలురతో తల పగలగొట్టించారని తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు, రెవెన్యూ అధికారులు నిందితులకే వత్తాసు పలుకుతున్నారని, తనకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

**రికార్డుల తారుమారుతో అంతులేని వేధింపులు**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన అనేకమంది బాధితులు భూ రికార్డుల తారుమారు, అధికారుల నిర్లక్ష్యంపై ఫిర్యాదులు చేశారు.

అన్నమయ్య జిల్లా: భూమిని అమ్మక, రీ-సర్వేలోని తప్పులను ఆసరాగా చేసుకుని కొనుగోలుదారు తనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నాడని శ్రీనివాసులు అనే బాధితుడు తెలిపారు.

నెల్లూరు జిల్లా: తన భూమికి కొలతలు వేసి హద్దులు చూపాలని ఏళ్లుగా అధికారుల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవడం లేదని కృష్ణారెడ్డి అనే రైతు వాపోయారు.

ఎన్టీఆర్ జిల్లా: తమ పూర్వీకుల స్థలంలోకి కొందరు వ్యక్తులు చొరబడి ఆక్రమణలకు పాల్పడుతున్నా పోలీసులు చర్యలు తీసుకోవడం లేదని వెంకటేశ్వరరావు ఫిర్యాదు చేశారు.

ఏలూరు జిల్లా: పేదలకు కేటాయించిన అసైన్డ్ భూమిని రెవెన్యూ అధికారులు అక్రమంగా ఓ సంపన్న వ్యక్తి పేరు మీద మ్యుటేషన్ చేశారని, సమాచార హక్కు చట్టం కింద వివరాలు అడిగినా ఇవ్వడం లేదని భాస్కరరావు ఆరోపించారు.

కాకినాడ జిల్లా: 1988లో ప్రభుత్వం ఇచ్చిన డి-పట్టా భూమిని ఆన్‌లైన్ చేయకుండా అధికారులు ఇబ్బందులకు గురిచేస్తున్నారని చిట్టియ్య తెలిపారు.

కృష్ణా జిల్లా: దస్తావేజుల ప్రకారం 1.24 ఎకరాలు ఉండాల్సిన భూమి, ఆన్‌లైన్ రికార్డుల్లో 0.19 సెంట్లుగా నమోదవడంతో రైతు భరోసా వంటి పథకాలు అందడం లేదని చిట్టిబాబు వాపోయారు.

తిరుపతి జిల్లా: ప్రభుత్వం ఇచ్చిన పట్టా భూమిని సాగు చేసుకుంటుంటే, ఎటువంటి నోటీసు లేకుండా పట్టా రద్దు చేస్తానని తహసీల్దార్ బెదిరిస్తున్నారని ఎల్లమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు.

పల్నాడు జిల్లా: తన ఖాళీ స్థలానికి వెళ్లే దారిని మూసివేసి, గోడ కట్టి, చంపుతామని బెదిరిస్తున్నారని రామారావు అనే వృద్ధుడు ఫిర్యాదు చేశారు.

వీరితో పాటు పింఛన్లు, రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణం, ఉద్యోగ అవకాశాలు, ఆరోగ్య సమస్యలకు ఆర్థిక సాయం వంటి పలు సమస్యలపై కూడా ప్రజలు నేతలకు వినతిపత్రాలు సమర్పించారు.

## 'రీల్' లైఫ్‌లోనైనా సీఎం అవుతా.. రేవంత్ రెడ్డిని నేనే ముఖ్యమంత్రిని చేశా

మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డి ఎక్కడ ఉంటే అక్కడ సందడి ఖాయం. తాజాగా తెలంగాణ అసెంబ్లీ లాబీల్లో మీడియా ప్రతినిధులతో ముచ్చటించిన మల్లన్న, తన మనసులోని అసలు కోరికను బయటపెట్టారు. రాజకీయంలో సీఎం ఎలాగూ కాలేను, కనీసం వెండితెరపై అయినా ముఖ్యమంత్రి పాత్ర పోషించాలని తనకు బలంగా ఉందని ఆయన వ్యాఖ్యానించారు. సినిమాల్లో సీఎం రోల్ వస్తే చేయడానికి తాను సిద్ధంగా ఉన్నానని, అలా అయినా తన కోరికను తీర్చుకుంటానని నవ్వుతూ చెప్పారు. "రెడ్డి సామాజిక వర్గంలో రేవంత్ రెడ్డి తప్ప మరో పవర్‌ఫుల్ లీడర్ లేరని గతంలోనే చెప్పాను. ఒక రకంగా ఆయన్ను సీఎం చేసింది నేనే" అంటూ తనదైన శైలిలో చమత్కరించారు. రాజకీయాలు ఎలా ఉన్నా, తాను రేవంత్ రెడ్డి అన్నదమ్ములమేనని ఆయన స్పష్టం చేశారు.సినిమాలపై తనకున్న మక్కువను వివరిస్తూ.. ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నటించిన 'ఉస్తాద్ భగత్ సింగ్' చిత్రంలో తనకు విలన్ పాత్ర ఆఫర్ వచ్చిందని మల్లారెడ్డి వెల్లడించారు. దర్శకుడు హరీశ్ శంకర్ స్వయంగా అడిగినప్పటికీ, విలన్ వేషం వేయడం ఇష్టం లేక తాను సున్నితంగా తిరస్కరించానని చెప్పారు. విలన్ కంటే తనకు సీఎం లాంటి పవర్‌ఫుల్ పాత్రల పైనే ఆసక్తి ఉందని ఆయన హింట్ ఇచ్చారు.

## ఏపీలో అతిపెద్ద స్టీల్ ప్లాంట్... శంకుస్థాపన చేసిన సీఎం చంద్రబాబు, కేంద్రమంత్రి కుమారస్వామి

- మొదటి పేజి తరువాయి

టన్నుల ఉక్కును ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా నిర్దేశించారు. నిర్మాణ పనులు పూర్తి చేసి 2029 నుంచి ఉత్పత్తిని ప్రారంభించాలని కంపెనీ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ భారీ ప్రాజెక్టు రాష్ట్ర పారిశ్రామిక ముఖచిత్రాన్ని మార్చగలదని అంచనా వేస్తున్నారు. దీనిద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా సుమారు లక్ష మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

## పోలీసుల తీరుపై అంబటి ధ్వజం.. అవసరమైతే సుప్రీంకోర్టుకు వెళతానని హెచ్చరిక

- మొదటి పేజి తరువాయి

తన ఆస్తులపై విధ్వంసం సృష్టించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆయన పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా పోలీసు యంత్రాంగంపై ఆయన తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

తన ఇంటిపై దాడి చేసిన వారికి కేవలం ఏడేళ్ల లోపు శిక్ష పడే సెక్షన్లతో స్టేషన్ బెయిల్ ఇచ్చి పంపారని, కానీ అదే సెక్షన్లతో తనను మాత్రం 18 రోజుల పాటు జైలుకు పంపడం అన్యాయమని అంబటి మండిపడ్డారు. నల్లపాడు పోలీస్ స్టేషన్‌లో తనపై కస్టోడియల్ టార్చర్ జరిగిందని, దీనిపై సమగ్ర విచారణ జరపాలని డిమాండ్ చేశారు. ఆ స్టేషన్ లోని సీసీటీవీ ఫుటేజీని తక్షణమే స్వాధీనం చేసుకోవాలని కోరారు.టీడీపీ నేతలు దాడి చేస్తున్నప్పుడు పోలీసులు వారికి పూర్తిగా సహకరించారని, తాను ఫిర్యాదు చేసే వరకు కనీసం సుమోటోగా కూడా కేసు నమోదు చేయలేదని ఆరోపించారు. ముఖ్యంగా పట్టాభిపురం సీఐ వెంకటేశ్వర్లు ఈ కేసులో దారుణంగా వ్యవహరించారని అన్నారు. ఈ దాడుల వెనుక ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ హస్తం ఉందని నేరుగా ఆరోపించారు. ఈ కేసులో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదని అంబటి స్పష్టం చేశారు. ఈ ఘటనపై విచారణకు సిట్ ఏర్పాటు చేయాలని, హత్యాయత్నం, ఆస్తి నష్టం కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశామని, అక్కడ న్యాయం జరగకపోతే దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు మెట్లు ఎక్కేందుకైనా సిద్ధమని హెచ్చరించారు.

## ఇరాన్‌తో యుద్ధాన్ని తాత్కాలికంగా ఆపేస్తున్నాం

- మొదటి పేజి తరువాయి

దాడులు ఆపేస్తున్నట్లు చెప్పారు. రెండు రోజులుగా ఇరాన్‌తో జరిగిన చర్చలు సానుకూలంగా సాగాయని పేర్కొన్నారు."గత రెండు రోజులుగా అమెరికా, ఇరాన్ మధ్య చర్చలు సానుకూలంగా జరిగాయని చెప్పడానికి నేను సంతోషిస్తున్నాను. ఇరుదేశాల మధ్య జరిగిన చర్చల నేపథ్యంలో ఇరాన్ విద్యుత్ కేంద్రాలు, ఇంధన మౌలిక సదుపాయాలపై అన్ని రకాల సైనిక దాడులను ఐదు రోజుల పాటు వాయిదా వేయాలని ఆదేశించాను" అని ఆయన సోషల్ మీడియా వేదికగా ప్రకటన చేశారు.పశ్చిమాసియాలో తాము శాంతికోసం కృషి చేస్తామని ట్రంప్ తెలిపారు. మరోవారం రోజుల పాటు చర్చలు జరిగే అవకాశం ఉందని అన్నారు. చర్చల ఫలితంపై ఆధారపడి భవిష్యత్తు కార్యాచరణ ఉంటుందని స్పష్టం చేశారు.

## చంద్రబాబు విధానాలు భరోసానిచ్చాయి...

- మొదటి పేజి తరువాయి

ఈ పరిశ్రమ అనకాపల్లి ప్రాంతానికి గ్రోత్ ఇంజన్‌గా మారుతుందని, ప్రత్యక్షంగా, పరోక్షంగా లక్ష మందికి ఉపాధి కల్పిస్తుందని ప్రకటించారు. తాను జన్మించిన భారతదేశంలో ప్రపంచ స్థాయి ప్రమాణాలతో స్టీల్ ప్లాంట్ నిర్మించడం గర్వంగా ఉందని మిట్టల్ తెలిపారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆవిష్కరించిన 'ఆత్మనిర్భర్ భారత్', 'వికసిత్ భారత్' లక్ష్యాల సాధనలో ఇది ఆరంభం మాత్రమేనని ఆయన అభివర్ణించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు విజన్‌కు అనుగుణంగా ఈ ప్లాంట్ రాష్ట్ర పారిశ్రామిక ప్రగతికి దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పారిశ్రామికవేత్తలలో విశ్వాసం నింపేలా ఏపీ ప్రభుత్వ విధానాలు ఉన్నాయని ప్రశంసించారు. దేశ అవసరాలకు అనుగుణంగా ఈ ప్లాంట్‌ను నిర్మిస్తున్నామని వివరించారు. మౌలిక సదుపాయాలు, రక్షణ రంగ ఉత్పత్తులు సహా అనేక రంగాలకు అవసరమైన స్టీల్ ఉత్పత్తులను ఇక్కడ తయారు చేస్తామని చెప్పారు. 50 ఏళ్ల క్రితం తాము తొలి స్టీల్ ప్లాంట్ ఏర్పాటు చేశామని, ఇప్పుడు అనకాపల్లిలో నిర్మించేది అత్యంత ఆధునిక ప్లాంట్‌గా నిలిచిపోతుందని మిట్టల్ పేర్కొన్నారు. ఈ భారీ పరిశ్రమ ఏర్పాటుకు సహకరించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## బీసీ సంక్షేమ శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన గౌడ్ కార్పొరేషన్ డైరెక్టర్

**గోకవరం పెన్ పవర్ మార్చి 23:--** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డి సవిత ను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ మట్ట మంగరాజు మర్యాద పూర్వకంగా కలిసానని గోకవరంలో మీడియాకు ఒక ప్రకటన విడుదల చేశారు. సోమవారం దివంగత బీసీ నాయకులు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి కార్యక్రమం లో పాల్గొనడానికి రాజమండ్రి విచ్చేసిన ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ శాఖ మంత్రి సంజీవరెడ్డి సబిత ని కలిసి బీసీల సంక్షేమం కోసం చర్చించి మంత్రి కి విన్నవించిన ఏపీ గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ బిజెపి సీనియర్ నాయకులు మట్టా మంగరాజు, జిల్లా బిజెపి కార్యదర్శి కోన వెంకట సురేష్ పలువురు బిజెపి టీడీపి నాయకులు అభిమానులు తదితరులు ఉన్నారు.








## గానుగూడెం చెరువు మట్టిని తీసి రైతులను ఆదుకోండి..

* పెద్ద చెరువు మట్టిని తీయక పంటలు బాగా పండడం లేదని రైతులు ఆవేదన..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 23:** గానుగూడెం గ్రామంలో ఉన్న పెద్ద చెరువు కూడిక తీయాలని గత 40 సంవత్సరాలుగా చెరువులో మట్టిని తీయకపోవడం వల్ల రైతుకు నీరు అందడం లేదు అని అన్నారు.సోమవారం సాయంత్రం గానుగూడెం రైతులు మీడియా సమావేశం నిర్వహించి ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణను కోరారు. రైతుకు నీరు అందితే పంటలు బాగా పండుతాయని నీరు అందక పంట దిగుబడి రావడం లేదు అని ఆవేదన చెందారు. ఈ కార్యక్రమంలో గానుగూడెం రైతులు పాల్గొన్నారు.

## వెనుకబడిన వర్గాల అభ్యున్నతికి కట్టుబడిన ప్రభుత్వం



* మంత్రి ఎస్ సవిత
* ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి రాష్ట్ర స్థాయి జయంతి వేడుకలు



**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మార్చి 23:**స్వర్గీయ దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయాలను కొనసాగించడమే ఆయనకు మనమందరం ఇచ్చే ఘన నివాళి అని రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆర్థిక బలహీన వర్గాల సంక్షేమం, చేనేతజౌళి శాఖ మంత్రి ఎస్. సవిత తెలిపారు.సోమవారం స్థానిక ఆనం కళా కేంద్రంలో నిర్వహించిన దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి రాష్ట్ర స్థాయి వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి అనంతరం జ్యోతి ప్రజ్వలన చేశారు.ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, దొమ్మేటి వెంకటరెడ్డి గారి జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారిక రాష్ట్ర పండుగగా నిర్వహించేందుకు ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు. . గ్రామీణాభివృద్ధి, వెనుకబడిన వర్గాల సంక్షేమం కోసం ఆయన చేసిన సేవలు సమాజంలో చిరస్థాయిగా నిలిచిపోతాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని, ఆయన చూపిన మార్గంలో నడిచి ప్రజాసేవ చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీల పక్షపాతి అని మంత్రి తెలిపారు. బీసీ సంక్షేమానికి అనేక పథకాలు అమలు చేస్తోందన్నారు.సభాధ్యక్షులు, శాసన సభ్యులు ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి కట్టుబడి పనిచేస్తోందన్నారు. యువతకు విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి రంగాల్లో విస్తృత అవకాశాలు కల్పిస్తూ ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిలో యువశక్తి కీలకమని పేర్కొన్నారు.

. చేతివృత్తుల వారు, చిన్నతరహా వ్యాపారులు, స్వయం ఉపాధి దారులకు ప్రభుత్వం సమాన అవకాశాలు కల్పిస్తోందన్నారు. . శాసన మండలి సభ్యులు సోము వీర్రాజు మాట్లాడుతూ వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన మహనీయులకు ప్రభుత్వం తగిన గుర్తింపు ఇస్తోందన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా

రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ శెట్టిబలిజ సమాజానికి చెందిన దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని రాష్ట్ర వేడుకగా నిర్వహించడం గర్వకారణమన్నారు. శాసన సభ్యులు గోరంట్ల బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ శెట్టిబలిజ జాతి గౌరవాన్ని కాపాడిన యోధుడు దొమ్మేటి వెంకటరెడ్డి అని పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ శెట్టిబలిజ కార్పొరేషన్ ఛైర్మన్ కూడిపూడి సత్తిబాబు మాట్లాడుతూదొమ్మేటి వెంకటరెడ్డి సేవలు బీసీ సమాజానికి మార్గదర్శకమన్నారు.జిల్లా జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను స్మరించుకున్నారు. జిల్లా యంత్రాంగం తరపున ఘన నివాళులు అర్పించారు.

ఈ కార్యక్రమంలోప్రజా ప్రతినిధులు, కార్పొరేషన్ చైర్మన్లు, డైరెక్టర్లు, వివిధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, అధికారులు, మరియు అన్ని వర్గాల ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



భీమవరం కొత్త బస్టాండ్ సమీపంలో ఉన్న బ్రహ్మసూత్ర సోమేశ్వర స్వామి వారి ప్రదోషకాల అలంకారం

## డిమాండ్ ఆధారిత పంటల సాగుపై దృష్టి ఎమ్మెల్యే మిరియాల శిరీషాదేవి

**గంగవరం /రాజవొమ్మంగి, పెన్ పవర్ మార్చి 23:**రైతులు ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా మార్కెట్‌లో గిరాకీ ఉన్న డిమాండ్ ఆధారిత పంటల సాగుపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రంపచోడవరం ఎమ్మెల్యే, రాష్ట్ర ఎస్టీ సంక్షేమ కమిటీ చైర్‌పర్సన్ మిరియాల శిరీషాదేవి సూచించారు.

రాజవొమ్మంగి మండలం శరభవరం గ్రామంలో సోమవారం ఏ ఎం సి చైర్మన్ లోతా లక్ష్మణరావు ఆధ్వర్యంలో నిర్వహించిన "రైతన్నా మీకోసం వారోత్సవాలు" కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, రైతులు ఆమెకు హారతులతో స్వాగతం పలికారు.కార్యక్రమంలో భాగంగా గ్రామంలోని రైతు కుటుంబాలను సందర్శించిన ఎమ్మెల్యే, కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న రైతు సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ వంటి పథకాల నిధులు ఇప్పటికే రైతుల ఖాతాల్లో జమయ్యాయని తెలిపారు. ఇంకా అర్హులైన రైతులకు కూడా పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు.మార్కెట్ అవసరాలకు అనుగుణంగా పంటల ఎంపిక, అంతర పంటల సాగు వల్ల కలిగే లాభాలపై రైతులకు వివరించారు. బిందు సేద్యం వంటి పద్ధతులపై ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను వినియోగించుకోవాలని సూచించారు. రైతులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుని అభివృద్ధి దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

### ప్రకృతి వ్యవసాయం లాభదాయకం

ప్రకృతి వ్యవసాయం ప్రస్తుత కాలంలోనే కాక భవిష్యత్తులో కూడా




లాభదాయకమై ఆరోగ్యదాయకమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. వ్యవసాయ శాఖ ఏర్పాటు చేసిన ప్రకృతి వ్యవసాయ స్టాల్‌ను పరిశీలించి, అందులో చూపించిన సేంద్రీయ పద్ధతులపై వివరాలు తెలుసుకున్నారు. ఈ విధానాలను గ్రామ స్థాయిలో విస్తృతంగా ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు.

### అంగన్వాడీ సేవలు ఆదర్శంగా ఉండాలి

గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన ఆమె, పిల్లలకు అందిస్తున్న ఆహారాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పౌష్టికాహారం, పూర్వ ప్రాథమిక విద్యలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర కీలకమని పేర్కొన్నారు.



ఎండల తీవ్రత దృష్ట్యా చిన్నారులను బయటకు పంపకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సేవల అమలులో పారదర్శకత పాటించాలని ఆదేశించారు.గ్రామస్తులు ప్రస్తావించిన పలు సమస్యలపై స్పందించిన ఎమ్మెల్యే, సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని ప్రజలకు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏపీఐసీసీ డైరెక్టర్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, ఐసీడీఎస్ సిబ్బంది, పోలీసులు, రైతులు, కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## కొత్తపల్లి లో కొద్దిపాటి వర్షానికి కుప్పకూలిన డ్రైనేజ్ నిర్మాణ గోడ

**అధికారుల చిత్తశుద్ధిని ప్రశ్నిస్తున్న ప్రజలు.**

**గోకవరం పెన్ పవర్ మార్చి 23:--** మండలంలోని కొత్తపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న డ్రైనేజీ గోడ సుమారు 25 మీటర్ల వరకు కుప్పకూలిపోయింది ఆదివారం సాయంత్రం కురిసిన కొద్దిపాటి వర్షానికి నెల రోజుల వ్యవధిలో నిర్మించిన ఈ డ్రైనేజీ కూడా కూలి పోవడంపై గ్రామంలోని పలువురు నాణ్యతను ప్రశ్నిస్తున్నారు.కొత్తపల్లి గ్రామంలో అంతర్వేది చెరువుకి వెళ్లే మార్గంలో చేపట్టిన డ్రైవ్ పనులు అస్తవ్యస్తంగా ఉన్నాయి గ్రామంలో మురికి నీరు పోవుటకు ప్రధాన డ్రైను. సుమారు 90శాతం మురికి నీరు ప్రస్తుతం కట్టే డ్రైన్ నుండి డిపార్ట్మెంట్ వాళ్లు పర్యవేక్షణ లేకుండా ప్రైవేట్ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా నాసిరకం మెటీరియల్ వాడి నిర్మించారని దాని ఫలితమే ఈరోజు గోడ కూలిపోవడానికి కారణమని పని ప్రదేశాల్లో అధికారులు ఉండకపోవడం కాంట్రాక్టర్ నాసిరకంగా పనులు చేపట్టడం కారణంగానే ఈ గోడ కూలిపోయింది అని దీనంతటికీ బాధ్యతగా సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుని వారి జీతభత్యాల నుండి డ్రైనేజీ నిర్మాణంకి ఖర్చు చేసిన నిధులను రికవరీ చేయాలని ఇలాంటి రాసి రకం పనులు చేస్తున్న కాంట్రాక్టర్ మరెక్కడ పనులు చేశారు వాటన్నిటిమీద విజిలెన్స్ అధికారుల దర్యాప్తు జరిపించాలని కొత్తపల్లి గ్రామానికి చెందిన పలువురు కోరుతున్నారు.



# ఏజెన్సీ గ్రామాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యం

- గ్రీవెన్స్, రెవెన్యూ క్లినిక్‌లో దరఖాస్తుల స్వీకరణ
- జేసీ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం /రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 23 :**ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల గ్రామాలకు సంబంధించిన ప్రజా సమస్యలను ప్రాధాన్యంగా తీసుకుని పరిష్కరించేందుకు చర్యలు చేపడుతున్నామని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ తెలిపారు.సోమవారం స్థానిక ఐటీడీఏ సమావేశ హాలులో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ ఈ వారం సుమారు 90 దరఖాస్తులు స్వీకరించామని తెలిపారు. దరఖాస్తులను పూర్తిస్థాయిలో పరిశీలించి, అర్హతల ఆధారంగా సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. కొన్ని సమస్యలను తక్షణమే పరిష్కరించగా, మరికొన్నింటికి పరిష్కార మార్గాలు అన్వేషించి సంబంధిత శాఖలకు పంపిస్తున్నామని చెప్పారు.గ్రీవెన్స్‌లో భాగంగా రోడ్లు, పాఠశాల భవనాలు, ఆరోగ్య కేంద్రాల నిర్మాణం, పంచాయతీ భవనాలు, నష్టపరిహారం వంటి పలు సమస్యలపై ప్రజలు దరఖాస్తులు సమర్పించారు.ఇక రెవెన్యూ క్లినిక్‌లో భూ సమస్యలు, డీ పట్టాలు, భూ సేకరణ, వెబ్‌ల్యాండ్ సమస్యలపై దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా జేసీ బచ్చు స్మరణ్ రాజ్ మాట్లాడుతూ రెవెన్యూ శాఖకు సంబంధించి ఐదు దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. వాటిని సంబంధిత మండలాల తహసిల్దారులకు పంపించి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు.ప్రతి వారం వచ్చిన దరఖాస్తులపై పరిష్కార పురోగతిని సమీక్షిస్తూ, పెండింగ్ సమస్యలపై అధికారులతో నిరంతరం సమన్వయం చేస్తామని ఆయన తెలిపారు. సమస్యలు పరిష్కారం కాకపోతే కారణాలను స్పష్టంగా నివేదికల రూపంలో తెలియజేయాలని సూచించారు.ఈ కార్యక్రమాల్లో పలు శాఖల అధికారులు, ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పీజీఆర్ఎస్ నోడల్ అధికారి టి. శ్రీనివాస్ విశ్వనాథ్, ఏపీఓ జనరల్ డీఎన్‌వీ రమణ, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు తహసిల్దార్లు, ఎంపీడీవోలు, డిప్యూటీ తహసిల్దార్లు, విలేజ్ రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## అస్సాగో ఇంధనల్ పరిశ్రమ వల్ల మా గొంతెండుతుంది ... బోర్లు నోరెళ్ళ బెడుతున్నాయి.

మా గ్రామ ప్రజలను రక్షించే అధికారి లేరా. పి జి ఆర్ ఎస్ లో ఫిర్యాదు.







**గోకవరం పెన్ పవర్ మార్చి 23:--** మండలంలోని గుమ్మలదొడ్డి కేంద్రంగా నిర్మించిన అస్సాగో ఇంధనల్ పరిశ్రమ వల్ల మా గొంతెండుతుంది.బోర్లు నోరెళ్ళ బెడుతున్నాయి. ఈ పరిశ్రమ మా గ్రామాల ప్రజలకు తీవ్ర సాగు, త్రాగునీటి ఎద్దడి సృష్టిస్తున్న మా బాధ ఎవరికి చెప్పుకోవాలో అర్థం కావడం లేదని గ్రామానికి చెందిన సత్యం సూర్య ప్రకాషరావు గోకవరం మండల అధికారులకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు ఆ ఫిర్యాదులో ఆయన పేర్కొంటూ గుమ్మళ్ళదొడ్డి గ్రామం లో మాకు చెందిన పొలంలో సుమారు వందేళ్ళ నుంచి భావి కలదు అలాగే 25 ఏళ్ల క్రితం విద్యుత్ మోటర్ కూడా ఏర్పాటు చేసుకున్నామని ఈ భావిద్వారా మా గ్రామమే కాక అనేక గ్రామాల త్రాగునీటి సమస్యను వంద సంవత్సరాలుగా తీర్చే వాళ్ళమని ఇప్పుడు ఆ బావుల నుంచి నీరు అందటం లేదని పైగా బావి ఎండి పోగా, విద్యుత్ మోటార్ నుంచి బుడగలు తప్ప నీరు రావడం లేదని దీని కారణం అస్సాగో ఇథనాల్ పరిశ్రమలో విచ్చలవిడిగా మోటర్లు ఏర్పాటు చేయడం వల్లేనని సంబంధించిన రైతు ఆరోపిస్తు ఫిర్యాదు చేసారు. పరిమితికి మించి బోర్ వెల్స్ ద్వారా బోర్లు నిర్మించి అస్సాగో ఇథనాల్ పరిశ్రమకు భూగర్భ జలాలు వినియోగిస్తున్నారని వీటిపై సంబంధిత అధికారులు తక్షణ స్పందించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

## జగన్ సీఎం అయ్యేలా దీవించు తల్లి..

పెద్దేవం గార్లమ్మ తల్లికి వైసిపి నేతల పూజలు





**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 23:**ప్రజలకు నిజాలు చెప్పి, ప్రజాహిత పాలన సాగించి, సంక్షేమ ప్రదాతగా పేరు తెచ్చుకున్న జగన్మోహన్ రెడ్డి మళ్లీ సీఎం అయినప్పుడే ప్రజలకు న్యాయం జరుగుతుందని వైసీపీ నేతలు పేర్కొన్నారు. ఆదివారం పెద్దేవం గ్రామంలో గార్లమ్మ అమ్మవారిని రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆధ్వర్యంలో పలువురు నేతలు దర్శించుకున్నారు. రాజమండ్రి పార్లమెంటరీ నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గూడూరి శ్రీనివాస్, మాజీ శాసనసభ్యులు, కొవ్వూరు నియోజకవర్గ ఇన్చార్జ్ తలారి వెంకట్రావు, నియోజకవర్గాల పరిశీలకులు గిరజాల బాబు, నక్క రాజబాబు గార్లమ్మ అమ్మవారి ఉత్సవ మహోత్సవానికి రాష్ట్ర కార్యదర్శి తోట రామకృష్ణ ఆధ్వర్యంలో ముఖ్య అతిథులుగా హాజరై గార్లమ్మ అమ్మవారి ఆశీస్సులు ప్రజలకు, పార్టీకి మెండుగా ఉండాలని ప్రార్థించారు. జగన్మోహన్ రెడ్డి మళ్ళీ ముఖ్యమంత్రి అయ్యేలా ఆ గార్లమ్మ తల్లి కరుణాకటాక్షాలు అందించాలని, ప్రజలకు న్యాయం జరగాలంటే జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యేవిధంగా గార్లమ్మ తల్లి అమ్మవారు చల్లని దీవెనలతో జగనన్నను ప్రజలను దీవించాలని ప్రార్థించారు.ఈ కార్యక్రమంలో పోలవరం ఎంపీపీలు సుంకర వెంకటరెడ్డి, జొన్నకూటి పోసిరాజు, సర్పంచ్లు తిగిరిపల్లి వెంకట్రావు, కొమ్మిరెడ్డి పరశు రామారావు, వైఎస్సార్సీపీ కొవ్వూరు మండల అధ్యక్షులు వెంపాటి సురేష్, రాష్ట్ర పంచాయతీరాజ్ సెక్రెటరీ సుంకర సత్యనారాయణ, రాష్ట్ర సోషల్ మీడియా వింగ్ కార్యదర్శి వామిశెట్టి పరమేశ్వరరావు, ద్వారకాతిరుమల దేవస్థానం ట్రస్ట్ మాజీ డైరెక్టర్ జ్యోతి శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా ఐటీ వింగ్ అధ్యక్షులు ఇంటి వీర్రాజు, అన్నదేవరపేట సొసైటీ మాజీ అధ్యక్షులు పోసిన శ్రీకృష్ణ దేవరాయలు, నాయకులు శీర్ల బ్రహ్మానందం, వల్లభశెట్టి చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలానికి పాదయాత్ర



**జీలుగుమిల్లి, పెన్ పవర్, మార్చి 23;** ఉభయ ఉగోదావరి జిల్లాల నుండి రామభక్తులు భద్రాచలం శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవానికి వడ్లను గోటితో వలిచి తలంబ్రాలను సమర్పించడానికి అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. సోమవారం జీలుగుమిల్లి లో భక్తులకు అల్పాహార విందు ఏర్పాటు చేశారు .ఎస్సై వి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో భక్తులకు మజ్జిగ పంపిణీ చేశారు. లక్ష్మీపురం గ్రామంలో కొల్లూరి రాంబాబు ఆధ్వర్యంలో భోజనం, యార్లగడ్డ శివ స్నేహ బృందం పులిహోర ,బిస్కెట్లు, మంచినీళ్లు, పుచ్చకాయ ముక్కలు ఏర్పాటు చేశారు. భక్తులు జైశ్రీరామ్ అంటూ శ్రీరామ నామ స్మరణలతో నినాదాలు చేశారు. భక్తులు శ్రీరామనవమి రోజున భద్రాచలానికి చేరుకుంటారు. ఈ కార్యక్రమంలో వేదుల జనార్దన్ రావు, కక్కిరాల అప్పారావు, ముళ్ళపూడి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



**పెన్ పవర్, మార్చి 23;** దెందులూరు గ్రామంలో జరుగుతున్న పలు అభివృద్ధి సిసి రోడ్ల నిర్మాణ పనులను ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సోమవారం స్వయంగా పరిశీలించారు ఈ కార్యక్రమంలో దెందులూరు టి.డి.పి.గ్రామపార్టీ అధ్యక్షుడు యిప్పిలి వెంకటేశ్వర రావు, దెందులూరు టిడిపి క్లస్టర్ ఇంచార్జి గారపాటి కొండయ్య చౌదరి,పలువురు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు, దెందులూరు మండలపరిషత్,పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులు,దెందులూరు పంచాయతీ సర్పంచ్ తోట ఎసమ్మ,పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## కొమరవరం లో ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం



**గంగవరం, పెన్ పవర్ మార్చి 23 :**పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గంలోని గంగవరం మండలం మర్రిపాలెం పంచాయితీ కొమరవరం గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. పేద ప్రజలకు వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ ట్రస్ట్ చైర్‌పర్సన్ శ్రీమతి నారా భువనేశ్వరి ఆదేశాల మేరకు ఈ శిబిరాలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. దూర ప్రాంతాల్లో నివసించే, బయటకు వెళ్లి చికిత్స పొందలేని ప్రజలను దృష్టిలో ఉంచుకుని ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు చెప్పారు.ఈ శిబిరం ఎక్స్ ఎంపీపీ డాక్టర్ తీగల ప్రభ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వైద్య సేవలను పొందారు.రోగులు ఈ ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని నిర్వాహకులు కోరారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు పండా రాజన్న దొర, సోడి బాపన్న దొర, బంధం తమ్మన్న దొర, డాక్టర్ ప్రసాద్, జి. ఏఎన్ఎం చిట్టి, ఫార్మసిస్ట్ స్వర్ణ, ఎన్టీఆర్ ట్రస్ట్ సిబ్బంది నాని, ఆశ వర్కర్ నాగమణి తదితరులు పాల్గొన్నారు.ద

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 23 :**పూర్వకాలంలో పేద, బడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన పోరాట యోధులను గుర్తుంచుకోవడం మనందరి బాధ్యత అని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి, పోలవరం జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ పేర్కొన్నారు.సోమవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో శెట్టిబలిజ జాతి అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన కీర్తిశేషులు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్, ఏపీవో జనరల్ డి.ఎన్.వి రమణ, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ రుక్మాండయ్య, పశుసంవర్ధక శాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ షరీఫ్, గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐ. శ్రీనివాసరావు తదితరులు వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ దొమ్మేటి వెంకటరెడ్డి 1853 మార్చి 23న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బోడసకుర్రు గ్రామంలో జన్మించి, 1928లో అదే గ్రామంలో పరమపదించారు అని తెలిపారు. శెట్టిబలిజలను సంఘటితం చేసి వారి హక్కుల కోసం, విద్యా అభివృద్ధి కోసం ఆయన విశేష కృషి చేశారని కొనియాడారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం సంతోషకరమన్నారు.

ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ పథకం ఏపీడీ శ్రీనివాస్ విశ్వనాథం, ఏడీఏలు కే. రామ్మోహనరావు, కే. సావిత్రి, డీఎంఅండ్ హెచ్‌ఓ సరిత, డీఎల్పీఓ రామకృష్ణ, ఏఎస్ఓ విజయభాస్కర్, సీడీపీఓ కే. ఉమా, జీసీసీ డీఎం జయశ్రీ, తహసీల్దారులు, ఎంపీడీవోలు, ఐటీడీఏ అధికారులు మరియు వివిధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## పండు ఆశయాలను ప్రెస్ క్లబ్ ద్వారా నెరవేర్చాలి


- ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు సంతాప సభలో పలువురు వక్తలు.



**గోకవరం పెన్ పవర్ మార్చి 23:--**ది గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు రౌతుపండు అకాల మరణం పాత్రికేయ రంగానికి తీరని లోటని, జిల్లా వ్యాప్తంగా తనకున్న పరిచయాలతో ది గోకవరం ప్రెస్ క్లబ్ అభివృద్ధికి పండు అహర్నిశలు కృషి చేశారని, పలువురు సీనియర్ పాత్రికేయులు గుర్తుచేశారు.సోమవారం గోకవరంలోని ప్రెస్ క్లబ్ లో ఏర్పాటుచేసిన సంతాప సభలో పండు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కుడుపూడి పార్థసారథి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లోని పాత్రికేయులందరినీ సంఘటితం చేసి, వారందరి అభివృద్ధికి పండు చేసిన కార్యాచరణ మరిచిపోలేనిదని అన్నారు. సామాజిక సేవ పట్ల పండు చూపించిన చొరవ గొప్పదని ప్రసంసించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ ద్వారా పండు ఆశయాలను నెర వేర్చే విధంగా పాత్రికేయ సభ్యులు మెలగాలని సూచించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసి సంఘ అభివృద్ధికి,సభ్యుల ప్రాథమిక హక్కులను కాపాడటానికి జిల్లా, రాష్ట్ర నాయకులతో తరచూ సంప్రదింపులు జరిపేవారని, పండు అకాల మరణం తోటి పాత్రికేయులకు తీరని లోటని ఏపీడబ్ల్యుజే రాష్ట్ర కార్యదర్శి మండెల శ్రీరామ్మూర్తి అన్నారు. ఉన్నత ఆశయాలు ఉన్న పండు కుటుంబ సభ్యులకు పాత్రికేయులంతా అండగా ఉండాలని సూచించారు. ది గోకవరం ప్రెస్ క్లబ్ లో ఉన్న సభ్యులందరికీ కనీస అవసరాల కల్పనకు పండు శక్తి వంచన లేకుండా కృషి చేశారని , దాని ఫలితమే జిల్లాలోనే మంచి ప్రెస్ క్లబ్ ఏర్పాటు , జర్నలిస్టులకు నివాస స్థలాల కల్పన సాధ్యమైందని ది గోకవరం ప్రెస్ క్లబ్ కార్యదర్శి కర్రి శివరామకృష్ణ అన్నారు. తమ అధ్యక్షుడు మృతి తమకు తీరని దుఃఖాన్ని మిగిల్చిందని ఆవేదన వ్యక్తం చేశారు. గోకవరం, కోరుకొండ, దేవీపట్నం తదితర మండలాలకు చెందిన పాత్రికేయులు, పిఆర్వోలు, వివిధ జర్నలిస్టు సంఘ నాయకులు పండు సంతాప సభలో పాల్గొని, నివాళులర్పించారు.

# అనుభవంలేని వైసిపి నేతలు జలజీవన్ పథకాన్ని నిర్వీర్యం చేశారు

- దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని



**ఏలూరు మార్చి 23 పెన్ పవర్:** వైసిపి ప్రభుత్వంలో పరిపాలన అనుభవం లేని వ్యక్తులు పాలన చేపట్టడంతో

జలజీవన్ పథకాన్ని పథకాన్ని నిర్వీర్యం చేశారని దెందులూరు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు.గ్రామీణ ప్రజల దాహార్తిని తీర్చడంలో మిషన్ పథకం ఒక గొప్ప వరం లాంటిదని,అటువంటి పథకాన్ని , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత జలజీవన్ మిషన్ పథకం దెందులూరు నియోజకవర్గం లో ప్రజలకు త్రాగునీరు సమస్యలు పరిష్కరిస్తూ పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. దెందులూరు మండలం దెందులూరు లో రూ.65.10 లక్షల రూపాయల జల్జీవన్ మిషన్ నిధులతో చేపట్టిన ఓవర్ హెడ్ రిజర్వాయర్ సిస్టం (ఓహెచ్ ఆర్ ట్యాంక్) నిర్మాణ పనులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ సోమవారం శంకుస్థాపన చేశారుఈ కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు కూటమి నాయకులు, వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## వీజలభద్రత ప్రణాళిక- కమ్యూనిటి భాగస్వామ్యంపై శిక్షణా కార్యక్రమం

**ఏలూరు మార్చి23 పెన్ పవర్:**జలభద్రత ప్రణాళిక–కమ్యూనిటి భాగస్వామ్యంపై శిక్షణా కార్యక్రమం 25వ తేదీన శిక్షణా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు భీమడోలు మండల పరిషత్ అధివృద్ధి అధికారి సి.హెచ్.పద్మావతి దేవి తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో ద్వారా గ్రామ పంచాయితీ స్ధాయిలో సురక్షితమైన తాగునీటి సరఫరా,నీటి వనరుల పరిరక్షణ,నీటి నాణ్యత పరిరక్షణ,ప్రజల భాగస్వామ్యం పెంపొందించడం వంటి అంశాలపై గ్రామ పంచాయితీ కార్యదర్శులకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో పాల్గొనే సిబ్బంది వారి ఆధార్ కు అనుసంధానమైన మొబైల్ ముందుగా సిద్దం చేసుకుని హాజరు కావాలని తెలిపారు.

## రీ సర్వే పనులు వేగవంతం చేయాలి

- జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్



**గంగవరం/ రంపచోడవరం, పెన్ పవర్, మార్చి 23:**పోలవరం జిల్లాలో రీ సర్వే కాని భూములను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బచ్చు స్మరణ్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం స్థానిక ఐటీడీఏ సమావేశపు హాల్లో జిల్లా సర్వే అధికారులు, తాసిల్దార్లు, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేలు, 12 మండలాల సర్వే సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ చింతూరు డివిజన్‌లో 159 గ్రామాలకు గాను 22 గ్రామాల్లో, రంపచోడవరం డివిజన్‌లో 209 గ్రామాలకు గాను 13 గ్రామాల్లో రీ సర్వే పూర్తయిందన్నారు. మిగిలిన గ్రామాల్లో ప్రభుత్వ నిబంధనల ప్రకారం వేగంగా రీ సర్వే పూర్తి చేయాలని సూచించారు.చింతూరు డివిజన్‌లో ప్రైవేట్ ఏజెన్సీ ద్వారా, రంపచోడవరం డివిజన్‌లో డ్రోన్ ఆధారిత సర్వే విధానంతో రీ సర్వే జరుగుతోందన్నారు. రీ సర్వే చేపట్టే గ్రామాల్లో ముందుగా రైతులకు అవగాహన కల్పించి, హద్దుల నిర్ణయంలో ఎటువంటి వివాదాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు.ప్రతి రోజు ఉదయం సర్వే టీములు ఫీల్డ్‌లో రిపోర్ట్ చేయాలని, ప్రతి మండలంలో ఉన్న విలేజ్ సర్వేయర్లు రీ సర్వే పనుల్లో చురుకుగా పాల్గొనాలని ఆదేశించారు. ఏప్రిల్ 15 నాటికి కేటాయించిన గ్రామాల్లో రీ సర్వే పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు.అదేవిధంగా ప్రతి మండలంలో ఉన్న సర్వే టీంలు, రోవర్ల వివరాలు సేకరించిన ఆయన, పూర్తయిన గ్రామాల జాబితాను నిరంతరం సమర్పించాలని చెప్పారు. విలేజ్ సర్వేయర్లకు మండల సర్వేయర్లు శిక్షణ ఇవ్వాలని సూచించారు.ఈ సమావేశంలో అసిస్టెంట్ డైరెక్టర్ సర్వే ఈశ్వర్ దొర, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ మిరియాల లక్ష్మణ్, తాసిల్దార్లు పి. బాలాజీ, సిహెచ్ శ్రీనివాసరావు, వేణుగోపాల్, అమ్మాజీ, సరస్వతి, ధర్మేంద్ర, కే. శ్రీనివాసరావు, కే. సత్యనారాయణ, దొరకయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఐదు రోజుల పాటు శ్రీ పాశాలమ్మ అమ్మవారి ప్రసాదం వితరణ



**కొవ్వూరు, పెన్ పవర్, మార్చి 23:**కుమారదేవం గ్రామ దేవత శ్రీశ్రీశ్రీ పాశాలమ్మ అమ్మవారికి ఉగాది పర్వదినం నుండి గ్రామ పెద్దలు గోలి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గ్రామస్థులు సహకారంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గోలి శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉగాది నుండి ఈ ఐదు రోజులు గ్రామస్థుల సహకారంతో ప్రత్యేక పూజా కార్యక్రమాలతో పాటు అమ్మవారి ప్రసాదాన్ని వితరణ చేయడం జరిగిందని తెలిపారు. అధిక సంఖ్యలో భక్తులు ఈ పూజా కార్యక్రమాల్లో పాల్గొని, అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించారని తెలియజేశారు.

# శ్రీ కరిబండి విద్యా సంస్థల్లో జరిగిన జాబ్ మేళాలో పాల్గొన్న ఎమ్మెల్యే ముప్పిడి





**తాళ్ళపూడి, పెన్ పవర్, మార్చి 23:**ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటినుంచి విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వం తరపు నుండి స్కిల్ డెవలప్మెంట్ ద్వారా శిక్షణలు, జాబ్ మేళాలు నిర్వహించి నిరుద్యోగులకు మేలు చేస్తున్నామని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. సోమవారం తాళ్లపూడిలోని శ్రీ కరిబండి విద్యా సంస్థలలో జాబ్ మేళా నిర్వహించారు. ఈ సందర్భంగా జాబ్ మేళాకు వచ్చిన ఎమ్మెల్యేకు కరిబండి విద్యా సంస్థల డైరెక్టర్ కె.త్రినాధ స్వామి, కళాశాల సిబ్బంది ఎమ్మెల్యేకు స్వాగతం పలికారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎన్డీఏ కూటమి ప్రభుత్వ హయాంలో కొత్త కంపెనీలు వస్తున్నాయని, రాష్ట్రానికి ఆదాయంతో పాటు కొంతమందికి పరోక్షంగా పని కలుగుతుందన్నారు. పరిశ్రమలు కానీ, ఉద్యోగ భర్తీ కానీ గత ప్రభుత్వాలు మరిచి పోయాయని ఆయన అన్నారు. కరిబండి విద్యా సంస్థల డైరెక్టర్ కె.త్రినాధ స్వామి మాట్లాడుతూ జాబ్ మేళాకు 67 మంది హాజరు కాగా 35 మందికి జాబ్ ప్లేస్ మెంట్ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తో పాటు కొవ్వూరు ఏ.ఎం సి చైర్మన్ నాదెళ్ల శ్రీరామ్, తాళ్లపూడి మండల టీడీపీ నాయకులు నామన పరమేశ్వరరావు, సిద్దా దుర్గా ప్రసాద్, అనపర్తి ప్రసాద్, కాకర్ల సత్యేంద్ర, కొప్పాక కోట్నిస్, కూచిపూడి గణపతి అన్నమరెడ్డి రమణ, గెడ్డం విలియమ్స్, కందుల నాగు, నామా నాని, ఉప్పే కేదారేశ్వర్, మైగాపుల సంపత్ రావు, కళాశాల సిబ్బంది, స్కిల్ డెవలప్మెంట్ కో ఆర్డినేటర్స్, ఎన్డీఏ కూటమి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


02

ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో

శుభాకాంక్షలు యాడ్స్

కేవలం

యాడ్ 300/-

'పోస్టుకార్డు సైజు '

'పొ. 12 సెం.మీ, వె.16 సెం.మీ'

'మరిన్ని వివరాలకు సంప్రదించండి '


93948 55244

షరతులు వర్తిస్తాయి


## ఆదర్శ భావాల కలిగిన వ్యక్తి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు.

రౌతు పండు సంతాప సభలో పలువురు ప్రముఖులు మాజీ ఎమ్మెల్యేలు శీతంశెట్టి, జ్యోతుల








**గోకవరం పెన్ పవర్ మార్చి 23:**--గోకవరం మండల ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు హార్ట్ స్ట్రోక్ కారణంగా ఇటీవల ఆయన జర్నలిజం రంగంలో ఎంతోకాలం సేవలందిస్తూ, సమాజ సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చిన నిబద్ధత కలిగిన పాత్రికేయుడిగా ఆదర్శభావాల కలిగిన వ్యక్తి అని ఎల్లవరం (ప్రస్తుత రంపచోడవరం ) మాజీ శాసనసభ్యులు శీతంశెట్టి వెంకటేశ్వరరావు, జగ్గంపేట మాజీ శాసనసభ్యులు జ్యోతుల చంటిబాబు అన్నారు.సోమవారం గోకవరం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు సంతాప సభలో పాల్గొని ఆయన చిత్రపటానికి పూలమాల లేసి నివాళు లర్పించారు. జనసేన జగ్గంపేట నియోజకవర్గం ఇంచార్జ్ తుమ్మలపల్లి సత్య రమేష్, ప్రముఖ సామాజికవేత్త జగ్గంపేట నియోజకవర్గం స్వతంత్ర అభ్యర్థి పాఠం శెట్టి సూర్యచంద్ర పలువురు ప్రముఖులు ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు రౌతు పండు సంతాప సభలో పాల్గొని నివాళు లర్పించారు.

## గ్యాస్ బుకింగ్ తప్పనిసరి గా చేసుకోవాల్సిందే. ఇన్చార్జి డి. ఎం విజయలక్ష్మి.....



**అడ్డతీగల,పెన్ పవర్ ,మార్చ్23:** స్థానిక మండల కేంద్రంలో గల గిరిజన సహకార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న

భారత్ గ్యాస్ కస్టమర్స్‌కు ఇన్చార్జి డిఎం ఎం. విజయలక్ష్మి సోమవారం గ్యాస్ సిలిండర్ల కొరతను దృష్టిలో పెట్టుకుని కొన్ని సూచనలు చేశారు. గ్యాస్ సిలిండర్ తీసుకోవడానికి వచ్చే ప్రతి కస్టమర్, తప్పనిసరిగా ముందుగా ఆన్‌లైన్ బుకింగ్ చేసుకోవలసినదిగా తెలియజేశారు. ఆన్‌లైన్ బుకింగ్ చేసిన తరువాత మాత్రమే గ్యాస్ సిలిండర్ ఇవ్వబడతాయని తెలియజేశారు.

కావున కస్టమర్లు గ్యాస్ సిలిండర్ తీసుకోవడానికి వచ్చే ముందు తప్పనిసరిగా ఐ వి ఆర్ ఎస్ / ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ చేసుకొని రావలసిందిగా , బుకింగ్ లేకుండా గ్యాస్ సిలిండర్ ఇవ్వడం జరగదని. ఈ విషయాన్ని కస్టమర్లు గమనించి సహకరించవలసిందిగా అడ్డతీగల భారత్ గ్యాస్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి కోరారు.

అలాగే కస్టమర్లకు సౌకర్యార్థం రాజవొమ్మంగి, వై. రామవరం మండలాల్లోని చవిటిదిబ్బలు పాయింట్ మరియు గంగవరం పాయింట్‌లలో కూడా గ్యాస్ సిలిండర్లు అందుబాటులో ఉంటాయని తెలియజేశారు. ఆ ప్రాంతాల కస్టమర్లు తమకు సమీపంలోని పాయింట్‌లో ఆన్లైన్ బుకింగ్ చేసిన తర్వాత గ్యాస్ సిలిండర్‌ను పొందవచ్చని తెలిపారు.

కస్టమర్లు ముందుగా బుకింగ్ చేసి, నిర్ణీత పాయింట్ వద్ద గ్యాస్ సిలిండర్ తీసుకొని సహకరించవలసిందిగా, అడ్డతీగల భారత్ గ్యాస్ మేనేజర్ ఎమ్. విజయలక్ష్మి కోరారు.

# దళితుడి పై హత్యాయత్నం అప్పారావు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టాలి



- లేదంటే జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ ఆశ్రయిస్తాం
- బీసీలను అణిచివేయడానికే
- చంద్రబాబు ,లోకేష్ వ్యాఖ్యలు అహంకారపూరితం
- ఈవీఎం ఎమ్మెల్యేకు మాఫియాలో వాటాలే
- మీడియా సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు అంటే ఫిరాయింపుకు బ్రాండ్ అంబాసిడర్ అని తెలుగుదేశం నుంచి బహిష్క రించినప్పుడు వైసీపీ ఆదరించిందని, మళ్లీ పార్టీ గౌరవించి ఎమ్మెల్సీ నీ చేసిందన్నారు. అవకాశవాద రాజకీయాలకు పెట్టింది పేరైనా ఆదిరెడ్డి తిరిగి తెలుగు దేశానికి జంపయారని విమర్శించారు. తాను మొదటి నుంచి చెప్తున్న ట్లుగానే మాజీ ఎమ్మెల్సీ ఆది రెడ్డి అప్పారావు వ్యవహార శైలి అహంకారపూరితమన్నారు. గతంలో చాలామంది వ్యక్తుల విషయంలో ఆయన ప్రవర్తన ఇతరులను కించపరిచే విధంగా ఉందన్నారు. ఆయన దళితులను లోకువ మాట్లాడారని, ఆధునిక కాలంలో కుల వివక్షత ప్రదర్శించడం ఏమిటని భరత్ ప్రశ్నించారు. స్థానిక యైసిపి కార్యాలయంలో సోమవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, తాజాగా ఒక మహిళ కుటుంబ విషయంలో తమ పార్టీకి సంబంధం లేకపోయినప్పటికీ, దళితుడిని దూషించిన ఆది రెడ్డి అప్పారావు వ్యవహార శైలి అభ్యంతరక రమన్నారు. గతంలో ఆ కుటుంబ వివాదాన్ని అడ్డం పెట్టుకొని ఆ దళితుడిని ఆదిరెడ్డి అనుచరులు చితకబాదారని, హత్య యత్నానికి పాల్పడ్డ దృశ్యాలను వీడియో వీడియో సాక్ష్యంగా ప్రదర్శించారు. రాజా నగరం పోలీస్ స్టేషన్ బాధిత దళితుడు కేసు పెడితే నమోదు చేయలేదని తిరిగి దళిత బాధితుడు పైనే కేసు నమోదు చేశారని మండి పడ్డారు. తాను రాష్ట్ర స్థాయి పోలీస్ ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లిన బాధితుడికి న్యాయం దక్కలేదన్నారు. దళితున్ని దూషించి, హత్యాయత్నం చేసిన ఆదిరెడ్డి అప్పారావు పై పోలీసులు ఎస్ సి ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, లేదంటే తాను జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకువెళ్లి కేసు నమోదు చేయిస్తానని స్పష్టం చేశారు. నగరంలో మహిళల భద్రత మా బాధ్యత అని చెప్తున్నా ఈవీఎం ఎమ్మెల్యే సొంత తండ్రి మహిళల పట్ల అసభ్యకరంగా దుర్భాషలా డితే అడ్డు అడ్డుకోలేని వ్యక్తి తండ్రి చేసేది ఒకటి కొడుకు చేసేది మరో కటి అని ఎద్దేవా చేశారు. నగరంలో కిళ్ళి కొట్టు నుంచి ఇసుక, లిక్కర్, పేకాట, వంటి ఇంకా పలు రకాల మాఫియాల వరకు ఈవీఎం ఎమ్మెల్యేకు లక్షల రూపాయలు వాటాలు ఉంటున్నాయని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం లో ఎంపీ స్థాయి వ్యక్తి డ్రగ్స్ తీసుకూని ప్రత్యక్షంగా దొరికిపోవడం, పనికిమాలిన రాజకీయ నేతలు , ప్రజా ప్రతినిధులు పరిపాలన సాగిస్తున్నారని రాష్ట్ర ప్రజల దౌర్భాగ్యం అని దుయ్యబట్టారు. ప్రజా ప్రతినిధుల ప్రవర్తనను, వ్యవహార శైలి నీ ప్రజల దృష్టికి తీసుకు వెళ్తున్నామని ప్రజలే నిర్ణయిస్తారని ఆయన తెలిపారు.

వెనకబడిన జాతులను ఇంకా అణిచివేయడానికి చంద్రబాబు నాయుడు, యాక్టింగ్ సీఎం లోకేష్ లు ఆదరణ పథకంతో పనిముట్లు అందజేసే వారమని మాటలు మాట్లాడటం చూస్తుంటే వారి అగ్రవర్ణ , అహంకారపురితం తత్వం బయటపడుతుందని, ఇంకా బీసీలు పాతవృత్తుల్లోనే కొనసాగాలని, తమ కింద పాలే గాళ్ళు గా ఉండాలని కోరుకుం టున్నారని వైసీపీ జాతీయ అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గని భరత్ రామ్ మండిప డ్డారు. నేటి మారుతున్న ఆధునిక కాలంలో బిసి యువత ఆలోచన విధానం మారిందని, వారు రాజకీయంగా, వాణిజ్య, సాఫ్ట్వేర్ కంపెనీల, పారిశ్రామి కంగా ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుం టున్నారని అన్నారు. చంద్రబాబుకు, లోకేష్ లకు నిజంగా చిత్త శుద్ధి ఉంటే గత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు మహిళలకు 50 సంవత్సరాలు దాటిన బీసీ, ఎస్సీ మహిళలకు పెన్షన్ ఇస్తానని, నిరుద్యోగ భృతి ఇస్తానని, జగనన్న ఇంటి స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బీసీల ఆర్థిక అభివృద్ధికి దోహదపడే విధంగా బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి రుణాలు మంజూరు చేయాలని కోరారు. బి సి, ఎస్ సి విద్యార్థులు ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు ప్రభుత్వం చెల్లించకపోవడంతో విద్యాసంస్థల యాజమాన్యాల వేధింపులకు ముందు ఆందోళనకరంగా ఉందని అన్నారు. గత జగన్ ప్రభుత్వ హయాంలో నాడు నేడు కింద రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 30 వేల ప్రభుత్వ విద్యాసంస్థలను మౌలిక వసతులు మెరుగుదల చేసి, ఆధునికరించిందని, క్యాలెండర్ వారీగా అన్ని వర్గాలకు అన్ని సంక్షేమ పథకాలను అమలు చేసిన చరిత్ర ఉందన్నారు. కూటమి ప్రభుత్వం ప్రభుత్వ విద్యాసంస్థలను నాశనం చేసిందని, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలను ప్రోత్సహిస్తుందని

విమర్శించారు. జగన్ ప్రభుత్వ హయాంలో సుమారు 85% బీసీ, ఎస్సీ వర్గాలకు మేలు జరిగిందని. చంద్రబాబు లోకేష్ లు బీసీ ద్రోహులుగా మిగిలారని ఆరోపించారు. చిన్నారి అమర్నాథ్ గౌడ్ ఘోరమైన మరణం విచారకరమైన దుర్ఘటనని, ఆ ఘటనలో నిందితులందరిని అరెస్టు చేసి జైలుకు పంపించిన ఘనత వైసిపి ప్రభుత్వమే చేసిందన్నారు. ఈ కూటమి ప్రభుత్వంలో రాష్ట్రంలో ఎక్కడ ఏ సంఘటన జరిగిన వైసిపి పార్టీకి అంటగట్టడం ప్రభుత్వ పెద్దలకు అలవాటుగా మారిందని విమర్శించారు. 2019 24 మధ్య శెట్టిబలిజ కార్పొరేషన్ తో సహా 59 పైగా కార్పొరేషన్లను జగన్ ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, రాజ్యసభలో బీసీలకు, దళితులకు వైసిపి ప్రాధాన్యతనిచ్చిందని, ముగ్గురు బీసీలకు ఒక ఎస్సీకి స్థానం కల్పించి పెద్దల సభకు పంపించిన ఘనత జగన్ కే దక్కుతుం దన్నారు. స్వాతంత్రం వచ్చిన తర్వాత బీసీలు ఆత్మగౌరవంతో మనుగడ సాగించిన రోజులు జగన్ హయ్యాయంలోనే జరిగాయన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలు ఓటు బ్యాంకు రాజకీయాలకే పరిమితం అయ్యారని, ఆధునిక కాలంలో కుడా ఇంకా పనిముట్లు ఇస్తాననడం ఇందుకు నిదర్శనం అన్నారు.

# జగన్ హయాంలో దళితులపై దాడులు మర్చి పోయారా?



- ఒక మహిళ కుటుంబ వివాదాన్ని వైసిపి రాజకీయం చేయడం దారుణం
- తెలుగుదేశం పార్టీ ఎస్సీ సెల్ నాయకులు విమర్శ

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**ఒక బాధిత మహిళ కుటుంబంలో జరుగుతున్న వివాదంలో వైసిపి నేతలు అనుచితంగా జోక్యం చేసుకొని నీచ రాజకీయాలకు దిగడం దారుణమని తెలుగుదేశం పార్టీకి చెందిన ఎస్సీ సెల్ నాయకులు ధ్వజమెత్తారు. పాలచర్ల కు చెందిన వై విజయ్ దేవి, ఆమె భర్తకు, అత్తకు, జాన్ అనే మరో వ్యక్తికి మధ్య కాపురానికి సంబంధించిన వివాదం చోటు చేసుకోవడం, పోలీస్ కేసుల వరకు వెళ్లడం, పెద్దమనుషులతో చర్చలు జరగడం తెలిసిందే. ఈ సమస్యపై బాధిత మహిళ కుటుంబం మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు ను సంప్రదించగా, బాధిత మహిళా అత్తతో మాట్లాడిన మాటలను వక్రీకరించి వైసిపి నేతలు స్వార్థ రాజకీయాలకు పాల్పడడం సరికాదన్నారు. స్థానిక స్థానిక ఆనం రోటరీ హాల్లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో తెలుగుదేశం పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాశీ నవీన్ కుమార్ మాట్లాడుతూ, బాధిత మహిళా కులానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ అప్పారావు ఆడియో లో మాట్లాడిన మాటలను వైసిపి నేతలు వక్రీకరించి (ఎడిట్) దుష్ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. 2019,20 24 ఎన్నికల్లో దారుణంగా ఓడిపోయిన మాజీ ఎంపీ, వైసీపీ నేతలు ఓటమిని జీర్ణించుకోలేక , అత్యధిక మెజార్టీతో గెలిచిన ఆదిరెడ్డి వాసు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకొని తప్పుడు, వక్రీకరించిన వీడియోలు, ఆడియోలతో రాజకీయ ఉనికిని కాపాడుకోవడానికి చేస్తున్నారని ఆయన విమర్శించారు. జగన్ హయాంలో డాక్టర్ సుధాకర్ మొదలు దళితున్ని హత్య చేసి డోరు డెలివరీ చేసిన వరకు దళితులపై, మహిళలపై జరిగిన దాడులు దౌర్జన్యాలు మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆర్యపురం బ్యాంక్ డైరెక్టర్ తురకల నిర్మల మాట్లాడుతూ దళితులను కించపరిచారని, అన్యాయం జరిగిందని మొసలి కన్నీరు కారుస్తున్న వైసీపీ నేతలు వారి హయంలో దళితులకు జరిగిన అన్యాయాలపై ,అవమానాలపై ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు . మహిళా అయి ఉండి కోడలుకు అన్యాయం చేస్తున్న అత్త చర్యలను మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు వారి కాపురం నిలబెట్టడం కోసం పెద్దమనిషిగా నిలదీయడం సమంజసమేనన్నారు.

క్వారీ ఏరియాలో దళితులు అభివృద్ధికి ఆదిరెడ్డి కుటుంబం చేసిన, చేస్తున్న సేవలు నగర ప్రజలందరికీ తెలిసిందేనని వారి కుటుంబాన్ని రాజకీయంగా దెబ్బ కొట్టడానికి వైసిపి నేతలు చేస్తున్న కుట్రని అని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షురాలు కప్పల వెలుగు కుమారి

మాట్లాడుతూ బాధిత మహిళా అత్త చంద్రకళకు దళిత వ్యక్తితో అక్రమ సంబంధం కలిగి ఉండడం, దాన్నుంచి బయటపడేందుకు కోడలు , కొడుకు కాపురాన్ని విడగొట్టేందుకు చంద్రకళ చేస్తున్న చర్యలను అదిరెడ్డి అప్పారావు ప్రశ్నించడం తప్పు ఎలా అవుతుందని అన్నారు. ఏదో ఒక సంఘటన ను అడ్డం పెట్టుకొని నెలకొక ఎపిసోడ్ లాగా నేత రాజకీయాలకు చేయడం వైసీపీ నేతలకు బ్రాండ్ గా మారిందన్నారు. జగన్ హయాంలో ఎంతమంది మహిళలకు ,దళితులకు న్యాయం చేశారో వైసిపి నాయకులు చెప్పాలన్నారు.తెలుగుదేశం పార్టీ సిటీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు చాపల చినరాజు మాట్లాడుతూ, ఆదిరెడ్డి అప్పారావు ఆడియో అను ఎడిటింగ్ చేసి సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. గతంలోనూ వైసీపీ నేతలు సోషల్ మీడియాలో ఇదేవిధంగా తెలుగుదేశం పార్టీ నాయకులు వ్యక్తిత్ అనడానికి పాల్పడ్డారని గుర్తు చేస్తూ వారికి ఇదొక అలవాటుగా మారిందని అన్నారు. నగరంలో ఆదిరెడ్డి కుటుంబానికి ఉన్న ప్రజా ధారణను చెడగొట్టడానికి వైసీపీ నేతలు ఆడుతున్న పన్నాగాలని విమర్శించారు. కులాలపరంగా జరుగుతున్న వివాదాన్ని రాజకీయాల్లోకి లా లాగడం సరికాదని అన్నారు. ఇకనైనా వైసీపీ నేతలు ప్రజా సమస్యలపై ప్రజా పోరాటాలు చేసుకుని రాజకీయ ఉనికిని కాపాడుకోవాలని హితవు పలికారు. సమావేశంలో దళిత నాయకులు నాయకులు కోరుమిల్లి విజయ శేఖరు, తానేటి కృపామణి, మోత నాగజ్యోతి తదితరులు పాల్గొన్నారు

# దొమ్మేటి ఆశయాలు భవిష్యత్తు తరాలకు ఆదర్శం

- జయంతి కార్యక్రమం లో సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి నివాళులు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23:**శెట్టిబలిజ జాతికోసం అహర్నిశలు పాటుపడిన మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి భవిష్యత్తు తరాలకు ఆదర్శనీయులని, ఆవిగ్రహాన్ని ఏర్పాటు తో , ఆయన జయంతిని అధికారికంగా జరుపుకోవాడాన్ని సాధించామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ అన్నారు. కూటమి ప్రభుత్వ నాకి బిసిల పట్ల ఉన్న చిత్తశుద్ధికి నిదర్శనమన్నారు. శెట్టిబలిజ ఆశాజ్యోతి దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా లాలా చెరువు సెంటర్లోని వాంబే గృహాల వద్ద ఉన్న ఆయన విగ్రహానికి బీసీ నాయకులతో కలిసి ఎమ్మెల్యే వాసు పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శెట్టిబలిజ వర్గానికి చెందిన వారు గత ప్రభుత్వంలో ఉన్నప్పటికీ దొమ్మేటి విగ్రహాన్ని పెట్టించడంలో శీతకన్ను వేశారన్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దొమ్మేటి విగ్రహం ఆవిష్కరణ అవసరాన్ని గుర్తించి, శెట్టిబలిజ నాయకులను సంప్రదించి, కార్యరూపంలోకి తెచ్చామన్నారు. యువగళం పాదయాత్ర లో దొమ్మేటి జయంతిని అధికారికంగా జరిపిస్తామని ఇచ్చిన హామీ నెరవేరుస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని వాసు గుర్తు చేసారు. శెట్టిబలిజ కార్పొరేషన్ చైర్మన్ కుడుపూడి సత్తిబాబు ఈ డిమాండ్ సాధన కోసం మంత్రి వాసంశెట్టి సుభాష్, పితాని సత్యనారాయణ, రెడ్డి సుబ్రహ్మణ్యం లతో కల్సి మంత్రి లోకేష్, మంత్రి సవిత సహకారంతో ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకువెళ్లగా , ఆమోదించడం జరిగాయన్నారు. తాను భాగం పంచుకున్నందుకు బిసిగా సోదర బిసిలకు సహకరికరించే అదృష్టం దక్కిందని ఎమ్మెల్యే వాసు హర్షం వ్యక్తంచేసారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రులు లోకేష్ సవితలకు ధన్యవాదాలు తెలియజేసారు. మహనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి ఆశయ సాధన కోసం పార్టీలకు అతీతంగా కృషి చేద్దామని అయన పిలుపు ఇచ్చారు. అధికారం, రాజకీయాలు తాత్కాలికమని, జాతి శాశ్వతమని ఎమ్మెల్యే వాసు అన్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో తెలుగుదేశం పార్టీ నాయకులు, బీసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కో ఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ కి స్వాగతం పలికిన కొట్టు నాగు.



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**మాజీ మంత్రివర్యులు, పశ్చిమగోదావరి జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రిజినల్ కో ఆర్డినేటర్ శ్రీ గుడివాడ అమర్నాథ్ కి పెద్ద తాడేపల్లి గ్రామం లో స్వాగతం పలికిన స్టేట్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ మెంబెర్, తణుకు పరిశీలికులు, కొట్టువెంకట్ (నాగు) ఈ కార్యక్రమం లో తాడేపల్లిగూడెం టౌన్, రూరల్, పెంటపాడు మండలం,వైఎస్ఆర్సిపి నాయకులు. కార్యకర్తలు పాలుగున్నారు.


# ఘనంగా వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు జన్మదిన వేడుకలు.






**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్ఆర్ సీపీ కో ఆర్డినేటర్ వడ్డి రఘురామ్ నాయుడు వారి సతీమణి శ్రీమతి సుధా, దంపతులు ఇద్దరు వడ్డి రఘురామ్ పుట్టిన రోజు సందర్భంగా విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలో పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం లో వైసీపీ నాయకులు తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా తాడేపల్లిగూడెం పుంతలో ముసలమ్మ తల్లి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు, వడ్డీ రఘురామ్ అభిమానులు పాల్గొన్నారు. తాడేపల్లిగూడెం మండలం పడాల జీవన సంధ్య వృద్ధాశ్రమంలో తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వడ్డీ రఘురామ్ నాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. తాడేపల్లిగూడెం వైసీపీ నాయకులు, కార్యకర్తలు వడ్డీ రఘురామ్ అభిమానులు వృద్ధుల సమక్షంలో కేక్ కట్ చేసారు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం వృద్ధులకు అన్నదాన కార్యక్రమం, స్వీట్స్, పళ్ళు పంపిణీ చేశారు.

# గ్లోబల్ కనెక్ట్" సిరీస్ భాగంగా "సేంద్రీయ వ్యవసాయంలో నవీన ఆవిష్కరణలు"



**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23**:వెంకటరామన్నగూడెం లోని డా. వై.ఎస్.ఆర్. హార్టికల్చరల్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో " గ్లోబల్ కనెక్ట్" సిరీస్ కార్యక్రమంలో భాగంగా "సేంద్రీయ వ్యవసాయంలో నవీన ఆవిష్కరణలు" అనే అంశంపై ఆన్లైన్ వెబినార్ను ఈ రోజు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యూనివర్సిటీ ఉపకులపతి డా. కె. ధనుంజయరావు అధ్యక్షత వహించారు. కార్యక్రమం ప్రారంభంలో ఇండస్ట్రియల్ & ఇంటర్నేషనల్ ప్రోగ్రామ్స్ డైరెక్టర్ డా. సిహెచ్. రూత్ స్వాగత ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఫోమ్ ఆర్గానిక్స్ ఆసియా డైరెక్టర్ (పాలసీ & స్ట్రాటజీ) డా. షైఖ్ తన్వీర్ హుసేన్, సేంద్రీయ వ్యవసాయంలో తాజా సాంకేతికతలు, గ్లోబల్ ట్రెండ్స్ మరియు మార్కెట్ అవకాశాలపై మరియు సేంద్రీయ ఆహారానికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న డిమాండ్ పై విస్తృతంగా వివరణ ఇచ్చారు.

ఈ క్రమంలో గ్లోబల్ ఆర్గానిక్ ఫుడ్ మార్కెట్ 500 బిలియన్కు చేరుకోవడం, అలాగే 2030 దిశగా సుమారు 13% వృద్ధిరేటుతో విస్తరించనున్నట్లు నివేదికలు సూచిస్తున్నాయి అని, ఆరోగ్యంపై అవగాహన పెరగడం, రసాయన రహిత ఆహారంపై వినియోగదారుల ఆసక్తి ఈ వృద్ధికి ప్రధాన కారణాలుగా పేర్కొన్నారు. సేంద్రీయ వ్యవసాయంలో నాణ్యత మరియు విశ్వసనీయత కోసం సర్టిఫికేషన్ అత్యంత అవసరమని స్పష్టం చేశారు. అంతర్జాతీయ మార్కెట్లలో ప్రవేశించడానికి కఠిన ప్రమాణాలను పాటించడం అవసరమని తెలిపారు. ట్రేసబిలిటీ వ్యవస్థలు, బ్లాక్చైన్ టెక్నాలజీ, డిజిటల్ సప్లై చైన్ వంటి ఆధునిక పద్ధతులు రైతులకు మార్కెట్ అవకాశాలను పెంచుతాయని వివరించారు. సేంద్రీయ వ్యవసాయం కేవలం ఉత్పత్తి కాకుండా పర్యావరణ పరిరక్షణ, మట్టిసారాన్ని మెరుగుపరచడం, జీవ వైవిధ్యాన్ని కాపాడడం వంటి ప్రయోజనాలను కలిగిస్తుందని చెప్పారు. అయితే పరిశోధనకు నిధులు మంజూరు చాలా అవసరం అని దీనిపై మరింత దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు.

ఈ సందర్భంగా ఉపకులపతి డా.కె.ధనుంజయరావు మాట్లాడుతూ " రైతుల కోసం తక్కువ ఖర్చుతో నిల్వ సౌకర్యాలు (జీరో ఎనర్జీ కోల్డ్ స్టోరేజ్), అర్బన్ ఆర్గానిక్ గార్డెనింగ్ (సాక్ గార్డెన్స్) వంటి వినూత్న పద్ధతులు ను ప్రోత్సహించేలా సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తామని, సర్టిఫికేషన్ చేసిన ఆర్గానిక్ ఆహారం ద్వారా పోషకాహార లోపాలను తగ్గించడం, రైతుల ఆదాయం పెరగడానికి ఉపయోగపడతాయని సూచించారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచనల ప్రకారం రోజుకు వ్యక్తికి కనీసం 200 గ్రాముల కూరగాయలు తీసుకోవాల్సిన అవసరం ఉంది . ఈ విషయాలను ప్రచురం చేయాలని, రసాయన ఎరువుల అధిక వినియోగాన్ని తగ్గించి, సేంద్రీయ పద్ధతులను అవలంబించాలని రైతులకు పిలుపునిచ్చారు. యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా. ఎం. మాధవి వందన సమర్పణతో కార్యక్రమాన్ని ముగించారు. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు, అధ్యాపకులు, విద్యార్థులు ఆన్లైన్ ద్వారా పాల్గొన్నారు.

# లయన్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు... సందర్భంగా డైమండ్

- లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో డౌన్ సింద్రోమ్ డే..




**తాడేపల్లిగూడెం. పెన్ పవర్. మార్చి 23.**తాడేపల్లిగూడెం భవిత దివ్యాంగుల శిక్షణ కేంద్రంలో పేరిచర్ల ఫౌండేషన్ పేరిచర్ల మురళి కృష్ణంరాజు సౌజన్యంతో ఘనంగా నిర్వహించి దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులను సెలవులతో సన్మానించి జ్ఞాపకాలు అందజేసి అభయం లియో లయన్స్ క్లబ్ ఛైర్ పర్సన్ లియో మాధురి మండే దివ్యాంగుల చిన్నారులకు డ్రాయింగ్ బుక్స్ పెన్సిల్స్ స్నాక్స్ అందజేసి మాట్లాడుతూ మన శరీరంలోని ప్రతి కణంలో ఒక కేంద్రకం ఉంటుందని అక్కడ జన్యుపదార్థం జన్యువులలో నిలువ చేయబడుతుంది జన్యువులు మనకు సంక్రమించిన అన్ని లక్షణాలకు కారణమయ్యే సాంకేతికాలను కలిగి ఉంటాయి మరియు క్రోమోజోములు అని పిలవబడే కడ్డీ ఆకారపు నిర్మాణాల వెంట సమూహాలుగా మార్చబడి ఉంటాయి సాధారణంగా ప్రతి కణము యొక్క కేంద్రంలో 23 జతల క్రోమోజోములు ఉంటాయి. వాటిలో సగం చొప్పున తల్లిదండ్రుల నుండి వారసత్వముగా వస్తాయి ఒక్క వ్యక్తికి 21వ క్రోమోజోమ్ యొక్క పూర్తి లేదా పాక్షిక అదనపు ప్రతి ఉన్నప్పుడు డౌన్ సింద్రోమ్ సంభవిస్తుంది ఈ అదనపు జన్య పదార్థం అభివృద్ధి కమాన్ని మార్చి డౌన్ సింద్రోమ్ సంబంధించిన లక్షణాలకు కారణం అవుతుంది తక్కువ కండరాల టోన్ పొట్టిగా ఉండటం కళ్ళు పైకి వాలి ఉండటం మరియు అరచేతిలో మధ్యలో ఒక లోతైన మడత ఉండటం డౌన్ సింద్రోమ్ యొక్క కొన్ని సాధారణ లక్షణాలు పొట్టిగా ఉంటారు నాలుకపై చీలికలు ఉంటాయి, మాటలు స్పష్టంగా మాట్లాడలేరు సప్పిడి ముక్కు కలిగి ఉంటారు చేతి వేళ్లు పొట్టిగా ఉంటాయి మొదలగు లక్షణాలు కలిగి ఉంటారు ముఖ్యంగా 40 సంవత్సరాల దాటిన గర్భం ధరించిన వారికి డౌన్ సింద్రోమ్ పిల్లల పుట్టే అవకాశం ఉందని వైద్య నిపుణులు చెబుతున్నారని తెలిపారు ప్రత్యేక ఉపాధ్యాయులు ఎస్ కే బాల ఈశ్వరయ్య మాట్లాడుతూ డౌన్ సింద్రోమ్ పిల్లలు లక్షణాలు చిన్న వయసులోనే గుర్తించి ప్రత్యేక శిక్షణ ద్వారా మంచి మార్పులు వస్తున్నాయని సమగ్ర శిక్ష ద్వారా భవిత కేంద్రంలో ఉచితంగా ప్రత్యేక శిక్షణ ఇస్తున్నామని డౌన్ సింద్రోమ్ పిల్లలు డాన్స్, మ్యూజిక్ ఎక్కువగా ఇష్టపడతారని పిల్లల్లో అనుకరణ శక్తి ఎక్కువగా ఉంటుందని స్పష్టంగా మాట్లాడలేరని ప్రత్యేక శిక్షణ ద్వారా మార్పులు తీసుకురావచ్చని తెలిపారు. భవిత కేంద్రంలో దివ్యాంగుల పిల్లల మధ్య అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించి పిల్లల్లో మనోదర్యాన్ని పిల్లల తల్లిదండ్రులకు స్ఫూర్తిని నింపుతున్న పేరిచర్ల ఫౌండేషన్ మురళి కృష్ణంరాజు కు తాడేపల్లిగూడెం డైమండ్ లయన్స్ క్లబ్ అందరికీ ప్రత్యేక ఉపాధ్యాయులు దివ్యాంగుల పిల్లల తల్లిదండ్రులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలానే డైమండ్స్ లయన్ వడ్డి రఘురామ్ నాయుడు పుట్టినరోజు సందర్భంగా దివ్యంగులకు స్నాక్స్ పండ్ల రసాలు. బహుమతులు అందించారు ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం డైమండ్ లియో క్లబ్ అధ్యక్షులు కాళ్ళ కార్తీక్ ధర్మ తేజ డైమండ్ లయన్స్ క్లబ్ సభ్యులు యర్రా ఆంజనేయ స్వామి. రాజు, నరేష్, భవిత సెంటర్ దివ్యాంగులపిల్లలు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at Flat No F2, Nihar towers, Srinagar, kakinada, kakinada District, Andhrapradesh -533003 Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2017/73154 , editorpenpower@gmail.com

## ఏలూరులో రాష్ట్ర స్థాయి అందాల పోటీలు






**ఏలూరు మార్చి 23 పెన్ పవర్:** ది క్రౌన్ ఆఫ్ ఏలూరు ఆద్వర్యంలో సోమవారం 2026 జిల్లా, రాష్ట్ర స్థాయి అందాల పోటీలు ఏలూరులోని కొత్త బస్టాండ్ ప్రాంగణంలో ఉల్లాసభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఏపీఎస్ఆర్టీసీ జోన్ 2 చైర్మన్ రెడ్డి అప్పల నాయుడు పాల్గొన్నారు.ఈ సందర్భంగా అప్పల నాయుడు మాట్లాడుతూ ఇప్పటివరకు ఎవరు కూడా ఇటువంటి కార్యక్రమాన్ని ఏలూరులో చేయలేదని చెప్పారు. ఈ కార్యక్రమాన్ని ఎంతో ఘనంగా ఆహ్లాద భరితమైన వాతావరణంలో నిర్వహిస్తున్న ఆర్గనైజర్ ఎండానా ప్రియా, డైరెక్టర్ సతీష్ కు అభినందనలు తెలిపారు. ఈ ఫ్యాషన్ షో ద్వారా ప్రతిభావంతులైన యువతీ యువకులు పాల్గొని వారికి తమ టాలెంట్ ని ప్రదర్శించుకునే మంచి వేదికను అందించడమే ఈ ట్రెడీషనల్ ఫ్యాషన్ షో వారి లక్ష్యం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ అభినందనలు తెలిపారు. నిర్వాహకులు నిర్వాహకులు ప్రియా,సతీష్ మాట్లాడుతూ ఈవెంట్ ను విజయవంతం చేయడానికి టీంకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు, కో డైరెక్టర్లు, క్రౌన్ ఆఫ్ ఏలూరు టీమ్ సభ్యులు, పలువురు విశిష్ట అతిధులు, నగర ప్రముఖులు, ప్రధాన స్పాన్సర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షంతో మామిడి, జీడి మామిడి రైతుల ఇక్కట్లు..





**అడ్డతీగల, పెన్ పవర్, మార్చ్23:** స్థానిక మండల కేంద్రంలో ఉదయం నుండి సూర్య భగవానుడు బగ్గుమన్నాడు. ఒక్కసారిగా సాయంత్రం 5 గంటల ప్రాంతంలో కురిసిన భారీ వర్షానికి ఒక్కసారిగా ప్రజలు సేద తీరారు. కానీ ఈ అకాల వర్షాలతో జీడి మామిడి, మామిడి రైతులు మాత్రం గగ్గోలు పెడుతున్నారు. ఈ అకాల వర్షంతో వారి ఆశలపై నీళ్లు చల్లినట్లు అయింది.కాస్త సొమ్ములు వస్తాయనుకుంటే పూత అంతా రాలిపోయి, వారికి శూన్యమే కనపడుతుంది అని రైతులు వాపోతున్నారు. మామిడి, జీడి మామిడి పూర్తిస్థాయిలో పూత పూసి ,కాయ వచ్చే సమయానికి ఈ అకాల వర్షాలతో రైతులందరూ లాబో దీపోమంటున్నారు. పెట్టిన పెట్టుబడి రాక, ఏమి చేయాలో తెలియక వరుణ దేవుడా నువ్వే ఉన్నావు, అంటూ ఆకాశం చూస్తూచేసేదేమీ లేదని రైతులు వాపోతున్నారు. నష్టాన్ని పరిశీలించి, ఉన్నత అధికారులు తమను ఆదుకోవాలని నల్లబడిన జీడి మామిడి పిక్కలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని వారు కోరుతున్నారు.

## అంత్యోదయ సాధనే బిజెపి లక్ష్యం:

కోరుకొండలో ప్రశిక్షణ మహా అభియాన్ ప్రారంభం



**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 23:**కోరుకొండ ఆదిత్య ఫంక్షన్ హాల్లో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో "పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్" కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించబడింది. ఈ సందర్భంగా పార్టీ సిద్ధాంతాలు, భవిష్యత్ కార్యాచరణపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన కోడూరి లక్ష్మీనారాయణ, ఏపీఆర్ చౌదరి, సుధీర్ కుమార్, మద్దిపాటి రజిని జ్యోతి ప్రజ్వలన చేసి శిక్షణా తరగతులను ప్రారంభించారు. వారు మాట్లాడుతూ.. సమాజంలో అట్టడుగున ఉన్న వ్యక్తికి సైతం ప్రభుత్వ ఫలాలు అందాలన్నదే పండిట్ దీన్ దయాళ్ ఆశయమని, ఆ లక్ష్యం కోసమే ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాసంక్షేమ పథకాలను ఇంటింటికీ తీసుకెళ్లాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు.

ఈ శిక్షణా శిబిరంలో ప్రముఖ నాయకులు నీలపాల వెంకన్న, చొంగ సత్యనారాయణ, రాధాకృష్ణ, దొరబాబు, తగరంపూడి గణపతి,తదితరుల పాల్గొని వివిధ అంశాలపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. క్రమశిక్షణతో కూడిన రాజకీయాలే బిజెపి ప్రత్యేకత అని, రాబోయే రోజుల్లో పార్టీ బలోపేతానికి అందరూ సమన్వయంతో కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి నాయకులు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి ఎయిర్ కండిషన్,ల్యాబ్ పరికరాలు...




దాతలు యలం రామకృష్ణ,ఎన్జీవో రాము

**కూనవరం,పెన్ పవర్,మార్చి 23.**కూనవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోడాక్టర్ రాజీవ్ ఆధ్వర్యంలో సామేటేరియన్ ఫర్ ద నేషన్ హ్యుందాయ్ వారి ద్వారా ల్యాబ్ ఎక్విప్మెంట్ మరియు ల్యాబ్ పరికరాలను అందించారు,యాలం రామకృష్ణ ల్యాబ్ కావలసిన ఎయిర్ కండిషన్,మైక్రోసాఫ్ట్ గో సంస్థల పాత బిల్డింగ్ కు రంగులు వేయించారు.గ్రామ పెద్దల ఆధ్వర్యంలో ప్రారంభించారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ పిహెచ్సి లో రోగులకు వైద్యం అందిస్తున్నారని,డాక్టర్,స్టాఫ్ బాగా పని చేస్తున్నారని కొనియాడారు. వైద్యశాలకు ల్యాబ్ ఎక్విప్మెంట్ అందించిన ఎన్ జీ వో రాము, ఎయిర్ కండిషన్ ఇచ్చిన దాత యాలం రామకృష్ణ,డాక్టర్ రాజీవ్ లను గ్రామ పెద్దలు అభినందించి సన్మానించారు.ల్యాబ్ టెస్ట్ లు త్వరలో అందుబాటులోకి వస్తాయని డాక్టర్ రాజీవ్ అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండలం అధ్యక్షులు యడవల్లి భాస్కర్, పోడియం అప్పారావు,చెలికాని ఉమా,ఆవుల మరియదాసు,దీ కొండ గంగాధర్,సీనియర్ పాత్రికేయులు కోట బాబురావు సోమక సత్యనారాయణ, సూర్యచంద్రరావు,లంబు వాసు, బండారు శివయ్య, సత్యనారాయణ,ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి

## నేడు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ

**ప్రవీణ్ మృతి పై క్రైస్తవ లోకంలో ఉన్న అనుమానాలు పోలీసులు నివృత్తి చేయాలి**

**మీడియా సమావేశంలో మాజీ ఎంపీ హర్ష కుమార్**




**రాజమహేంద్రవరం, పెన్ పవర్, మార్చి 23**:పాస్టర్ ప్రవీణ్ పగడాల మృతి పై క్రైస్తవ లోకంలో ఉన్న అనుమా నాలను పోలీసులు నివృత్తి చేయాలని మాజీ ఎంపీ హర్ష కుమార్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. మంగళవారం స్థానిక లూథర్ గిరి మైదానంలో సాయంత్రం 5 గంటలకు పాస్టర్ ప్రవీణ్ పగడాల సంస్మరణ సభ నిర్వహిస్తున్నామన్నారు. స్థానిక రాజీవ్ గాంధీ కళాశాల లో సోమవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాస్టర్ ప్రవీణ్ పగడాల ది ప్రమాదం కాదని, హత్య అని శరీరంపై ఐదు ఆరు అనుమానస్పద గాయాలు ఉన్నాయని ఆయన అభిమానులు భావిస్తురని అన్నారు. ఫోరెన్సిక్ రిపోర్టు గాని, పోస్టుమార్టం రిపోర్ట్ గాని ఇంతవరకు పోలీసులు బయట పెట్టకపోవడం బట్టి సందేహాలు కలుగుతున్నాయన్నారు. గత సంవత్సరం నుంచి పాస్టర్ ప్రవీణ్ పగడాల సమస్మరణ సభ నిర్వహించాలని అనుకున్నామని ప్రభుత్వం అంగీకరించలేదన్నారు. మంగళవారం నిర్వహించే సభకు క్రైస్తవులు అభిమానులు పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. గన్నవరం నియోజకవర్గంలో జనసేన ఎమ్మెల్యే స్థానిక దళితులపై దాడులు, దౌర్జన్యాలు చేస్తున్నారని, కుల వివక్షత పాటిస్తున్నారని ప్రజా ప్రతినిధిగా ఇది సరైన విధానం కాదన్నారు. ఆ గ్రామంలో ఒక రోడ్డుపై ఒక వర్గం జరిపే పెళ్లి వేడుకలు జరుగుతుండగా, అదే ఆ రోజుల్లోనే ఒక దళితుడు మృతి చెందడంతో మృతదేహాన్ని తరలించడంలో ఇరు వర్గాలకు వచ్చిన బీదాభిప్రాయాలు కుల వివక్షతకు దారితీసాయని అన్నారు. ప్రజా ప్రతినిధిగా ఇరు వర్గాలను సమన్వయముతో సముద్రయించాల్సిన ఎమ్మెల్యే ఒక వర్గానికి కొమ్ము కాయడం, దళితులకు వ్యతిరేకంగా వ్యవహరించడం సరికాదన్నారు. చివరకు ఇరు వర్గాల మధ్య కొట్లాటకు దారి తీసిందని తాను సంఘటన ప్రాంతానికి తాను వెళ్లి దళితుల పరామర్శించి పోలీసులను ప్రశ్నించగాకేసు నమోదు చేశారని నిందితులను మాత్రం ఇంతవరకు అరెస్టు చేయలేదని విమర్శించారు. కూటమి ప్రభుత్వంలో దళితులపై దాడులు, దౌర్జన్యాలు కుల వివక్షత నానాటికి పెరిగిపోతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు, చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను దళితులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## ఈనెల 27న శ్రీరామ శోభాయాత్ర భారీ బైక్ ర్యాలీ




**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మార్చి 23:** ఈనెల 27వ తేదీ శ్రీరామ నవమి సందర్భంగా శ్రీరామ ఉత్సవ సమితి పక్షాన ఆరోజు మధ్యాహ్నం 3గంటలకు శోభాయాత్ర పేరుతొ భారీ బైక్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు సమితి అధ్యక్షుడు, ప్రముఖ న్యాయవాది పతివాడ రామరాజు, కార్యదర్శి యడ్లపల్లి అయ్యప్ప, ఆర్ ఎస్ ఎస్ ప్రాంత కార్యకారిణి ఓలేటి సత్యనారాయణ తెలిపారు. ఈ ర్యాలీని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. స్థానిక త్రీటౌన్ పోలీసు స్టేషన్ ఎదురుగ గల రజక కళ్యాణ మండపం హాలులో సోమవారం ఉదయం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత ఐదేళ్లుగా శ్రీరామ నవమి నాడు భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేస్తున్నామని వారు గుర్తుచేసారు. ప్రతియేటా అంచనాలు పెరగడం, అందుకు తగ్గట్టు ర్యాలీలో పాల్గొనడం జరుగుతోందని చెప్పారు.

పతివాడ రామరాజు మాట్లాడుతూ ఈ ఏడాది మరింత శోభాయమానంగా భారీ ఎత్తున బైక్ ర్యాలీ చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. క్యూర్ కోడ్ స్కాన్ చేసి, పేర్లను రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకి పుష్కరాల రేవు దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు, కళారూపాల ప్రదర్శన ఉంటాయని, అనంతరం ముఖ్య అతిధి శివ స్వామి ప్రసంగం ఉంటుందని రామరాజు తెలిపారు. ఆతర్వాత ర్యాలీ ప్రారంభం అవుతుందని చెప్పారు. ఈ ర్యాలీ విజయవంతం కోసం ఇప్పటికే ప్రతి ఇంటిపై కాషాయ ధ్వజం ఎగురవేయాలని, ప్రతి ఇంట్లో రామ నామ జపం చేయాలని పిలుపు ఇచ్చి, కార్యాచరణలోకి తెస్తున్నామని అన్నారు.

యడ్లపల్లి అయ్యప్ప మాట్లాడుతూ గత ఏడాది ఇరవై ఐదు వేల బైక్ లతో ర్యాలీ నిర్వహించాలని లక్ష్యంగా నిర్ణయించి విజయవంతమ య్యామని ఈ ఏడాది ఇంకా భారీ సంఖ్యలో పాల్గొంటున్నారని తెలిపారు. ఆరోజు మధ్యాహ్నం 3 గంటలకు పుష్కర ఘాట్ దగ్గర సాంస్కృతిక కార్యక్రమాలు, బహిరంగ సభ 4 గంటల వరకు కొనసాగుతాయని తెలిపారు. అనంతరం బైక్ ర్యాలీ ప్రారంభమై, త్రీటౌన్ పోలీస్ స్టేషన్, ఆర్యాపురం, పేపర్ మిల్లు, లాల్ బహదూర్ శాస్త్రి రోడ్డు, శ్రీరామ నగర్, కోరుకొండ రోడ్డు, కంబాల చెరువు, నందంగనిరాజు జంక్షన్, దానవాయిపేట, ఏవి అప్పారావు రోడ్డు రామాలయం జంక్షన్, తిలక్ రోడ్డు, ఆర్టీసీ కాంప్లెక్స్ రోడ్డు, షెల్టాన్ హోటల్, అవలో వాంబే గృహాలు, తాడితోట, స్టేడియం రోడ్డు, శ్యామల సెంటర్ వరకు ర్యాలీ కొనసాగుతుందని వివరించారు.

ఓలేటి సత్యనారాయణ మాట్లాడుతూ గత ఏడాది జరిగిన చిన్న చిన్న లోపాలు పునరావృతం కాకుండా ముఖ్యంగా ర్యాలీ మధ్య మధ్యలో ఎక్కడా అంతరాయం లేకుండా సక్రమంగా జరిగేలా రూట్ మ్యాప్ తో ప్రణాళిక రూపొందిస్తున్నట్లు చెప్పారు. అందరూ పాల్గొని జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఉత్సవ సమితి కోశాధికారి తాడోజు సాయి , ఆర్ ఎస్ ఎస్ విభాగ్ సహ కార్యవాహ్ ఆర్ సుబ్బారావు, బండ్ల శంకర్, కర్రి శ్రీనివాస్, వీర వీరాంజనేయులు, సత్య తదితరులు సమావేశంలో పాల్గొన్నారు. కాగా ఆటో ద్వారా శోభాయాత్రకు సంబంధించిన ప్రచారం కూడా ప్రారంభించారు

## పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" లో 47 ఫిర్యాదులు





**రాజమహేంద్రవరం, పెన్ పవర్,మార్చి 23**

రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న "ప్రజా సమస్యల పరిష్కార వేదిక "పబ్లిక్ గ్రీవెన్స్ రీడ్రసెల్ సిస్టం", (పి.జి.ఆర్.ఎస్) కార్యక్రమాన్ని సోమవారం తూర్పుగోదావరి జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డి. నరసింహ కిషోర్ నిర్వహించారు. జిల్లా నలుమూలల ప్రజల నుంచి వివిధ రకాల అర్జీలను స్వీకరించి సంబంధిత స్టేషన్ పోలీసు అధికారులతో ఫోన్లో మాట్లాడి ఫిర్యాది దారుల సమస్యలను చట్ట పరిధిలో న్యాయం చేయవలసినదిగా ఉత్తర్వులు ఇచారు. పోలీసు "పబ్లిక్ గ్రీవెన్స్ రిడ్రసెల్ సిస్టం" కార్యక్రమానికి 47 ఫిర్యాదులు రాగా, వీటిలో సివిల్ కేసులు, కుటుంబ సమస్యల గురించి, చీటింగ్ కేసులు, కొట్లాట కేసులు ఇతర కేసులకు సంబంధించిన ఫిర్యాదులు స్వీకరించారు.

దొమ్మేటి వెంకటరెడ్డి నివాళులర్పించిన ఎస్పీ..

శెట్టి బలిజల పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి సందర్భంగా జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించిన... తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ డి. నరసింహ కిషోర్ నివాళులర్పించారు.శెట్టి బలిజ ల పితామహుడు, గొప్ప సంఘ సంస్కర్త దొమ్మేటి వెంకటరెడ్డి సేవలను గుర్తించి, ఆయన జయంతిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం రాష్ట్ర పండుగగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ, అణగారిన వర్గాల అభివృద్ధికి, శెట్టిబలిజ సమాజ అభ్యున్నతికి, విద్యకు కృషి చేసిన మహోనీయుడు దొమ్మేటి వెంకటరెడ్డి గారు అని, భారత స్వాతంత్ర్య సంగ్రామంలోనూ తన వంతు పాత్ర పోషించారని, వయోజన విద్య కోసం కృషి చేసిన మేధావి అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ( ఏ ఆర్)యల్. చెంచి రెడ్డి , డి.ఎస్.పి( ఎస్ బి) బి. రామకృష్ణ , డి.ఎస్.పి( ఏ ఆర్) రవికుమార్ పోలీసు అధికారులు సిబ్బంది పాల్గొని ఘన నివాళు లర్పించారు.



**పెన్ పవర్, ఏలూరు జిల్లా, ద్వారకాతిరుమల, మార్చి 23**

జి కొత్తపల్లి గ్రామంలో ఇటీవల వైఎస్ఆర్సిపి పార్టీ సానుభూతిపరుడు బోడ కామరాజు గారి కుమారుడు బోడ మురళి అకాల మరణం పట్ల సంతాపం వ్యక్తం చేస్తూ, గ్రామ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కస్సే గంగరాజు ఆధ్వర్యంలో పార్టీ నాయకులు ఆ కుటుంబానికి అండగా నిలిచారు.

ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి మూడు నెలలకు సరిపడా బియ్యం, వంట నూనెలు మరియు ఇతర పోషకాహార పదార్థాలను అందజేశారు. కుటుంబానికి ధైర్యం చెప్పి, పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని నాయకులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో శానం భాను ప్రకాష్, రాజుగర్ల కృష్ణ, రైతు విభాగ అధ్యక్షులు చవల నారయ్య, తానిగడప గోపాల్, బోడ గంగరాజు, భవన నిర్మాణ అధ్యక్షులు మండవల్లి చంటి, మహిళా అధ్యక్షురాలు బిరుదుగడ్డ మణిదీప్తి, యూత్ నాయకుడు బోడ అశోక్, ప్రచార కమిటీ సంతోష్, బీసీ సెల్ పున్నపు కృష్ణ, అందుగుల రమేష్, రెడ్డి చిన్ని, మోహన్, రత్న రాజు, నాగార్జున, పొంగులేటి కేశవ, జనార్ధన్, మీసాల సాయి, శానం హేమంత్, రవిచంద్ర, బోడ ప్రసాద్ తదితర పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# బాబోయ్ పులి

పులి రీ ఎంట్రీ తో భయాందోళన లో గిరిజనలు

మా ప్రాంతం నుండి తరలించండి బాబోయ్









**గంగవరం పెన్ పవర్ మార్చి 23:** గత నెల రోజులుగా గిరిజనులు తీవ్ర భయాందోళన గురి చేస్తున్న పెద్దపులిని తక్షణమే సురక్షిత ప్రాంతానికి తరలించాలని గిరిజనులు డిమాండ్ చేస్తున్నారు. కాకినాడ జిల్లా సబ్ ప్లాన్ ఏరియాలో ప్రజలను గడగడ వనికించి తిరిగి పోలవరం జిల్లాలోకి ప్రవేశించిన బెంగాల్ టైగర్ గత నాలుగు రోజులుగా రాజీవ్ మంగి అడ్డతీగల గంగవరం మండలాల ప్రజలను తీవ్ర భయాందోళనకు గురిచేస్తుంది. రెండు రోజుల క్రితం గంగవరం మండలంలోకి ప్రవేశించిన బెంగాల్ టైగర్ ఆదివారం రాత్రి వేము లోవ గ్రామానికి చెందిన ఆవు దూడ పై దాడి చేసి పూర్తిగా తినివేసింది. దీంతో గిరిజనులు వ్యవసాయ పనులకు పశువుల కాయడానికి బయటకు వెళ్లడానికి భయాందోళనకు గురవుతున్నారు . ఇంటికే పరిమితం అవుతున్నారు. పాపికొండలు అభయారణ్యం నుండి కాకినాడ జిల్లా హంసవరం వరకు వెళ్లిన పెద్దపులి తిరిగి పోలవరం జిల్లాలోకి ప్రవేశించడంతో అటవీ శాఖ అధికారులకు ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తుంది. అటవీ శాఖ అధికారులు పులి నుండి వస్తున్న సంకేతాల ఆధారంగా పరిసర ప్రాంతాల రైతులను గ్రామస్తులను అప్రమత్తం చేస్తున్నారు. పెద్ద పులిని సురక్షితంగా బంధించేందుకు అటవీ శాఖ సిబ్బంది చేస్తున్న ప్రయత్నాలు ఫలించడం లేదు. అటవీ శాఖ రాష్ట్రస్థాయి అధికారుల బృందం సైతం పెద్దపులి సంచారిస్తున్న ప్రదేశాలను సందర్శించి సూచనలు ఇస్తున్నారు . పెద్దపులిని ఎప్పుడు పట్టుకుంటారో అని ప్రజలు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

## అంజి ఆకొండి కి అపూర్వ స్వాగతం



**కాత్రేనికోన పెన్ పవర్ మార్చి 23:**రాష్ట్ర ముఖ్యమంత్రి .నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా విశిష్ట ఉగాది పురస్కారాన్ని అందుకుని కాత్రేనికోన గ్రామానికి విచ్చేసిన సందర్భంగా ఆకొండి మహేష్ శర్మ ఆధ్వర్యంలో పండితులచే పూర్ణకుంభతో స్వాగతం పలికి,పూల జల్లులతో మంగళ వాయిద్యాలతో,బంధువులు, శ్రేయోభిలాషులు, ఆత్మీయ మిత్రులు,శిష్యులు.. అందరూ కాత్రేనికోన పురవీధులలో ఊరేగింపుగా గ్రామ సందర్శన చేశారు,శ్రీ మావుళ్ళమ్మ అమ్మవారి ఆలయంలో వేద ఆశీర్వచనం చేసి అంజి స్వగృహానికి తీసుకుని వెళ్ళారు,ప్రతి ఒక్కరికి అంజి ఆకొండి ధన్యవాదములు తెలియ చేసారు.

## ఘనంగా దొమ్మేటి వెంకటరెడ్డి జయంతి వేడుకలు



**అల్లవరం,పెన్ పవర్ మార్చి 23:**శెట్టిబలిజ జాతి పితామహుడు దొమ్మేటి వెంకటరెడ్డి 173వ జయంతి సందర్భంగా మొగళ్లమూరులోని స్వగృహంలో సోమవారం అమలాపురం మాజీ పార్లమెంటు సభ్యులు చింతా అనురాధ వెంకటరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ 19వ శతాబ్దంలోనే శెట్టిబలిజ సంక్షేమ సంఘాన్ని స్థాపించి, వెనుకబడిన వర్గాలలో విద్య, ఐక్యత,ఆత్మగౌరవం పెంపొందించడానికి కృషి చేసిన మహోన్నత వ్యక్తి దొమ్మేటి వెంకటరెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమంలో పెచ్చెట్టి వెంకటేశ్వరరావు,రాయడు విష్ణు ,కాండ్రేగుల పెద్ద అబ్బాయి, కాండ్రేగుల జవహర్ లాల్ కాండ్రేగుల రాధాకృష్ణ, కాశి చిరంజీవి , మద్దా వినోదరావు,కాండ్రేగుల భాస్కరరావు,కాండ్రేగుల కాశి , కుడుపూడి శ్రీను,గోగు భార్గవ్,చెల్లి నాగేంద్ర,చిల్లా రమణ,గోగు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## కిడ్నీ వ్యాధిగ్రస్తుడికి రూ.55 వేల ఆర్థిక సాయం

- మానవత్వాన్ని చాటిన సేవా దాతలు
- దొమ్మేటి వెంకటరెడ్డి గారే మా స్ఫూర్తి మానవత్వమే మా అభిమతం





**కొత్తపేట, పెన్ పవర్, మార్చి23;**దొమ్మేటి వెంకటరెడ్డి జయంతిని పురస్కరించుకుని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా కొత్తపేట మండలం బిల్లకుర్రుగ్రామ శివారు శ్రీనివాసపురం గ్రామానికి చెందిన దూనబోయిన వెంకటేశ్వరరావు రెండు కిడ్నీలు పాడవటంతో వైజాగ్ ప్రైవేట్ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు.వైద్యులు కిడ్నీ ట్రాన్స్ప్లాంటేషన్ చెయ్యాలని సూచించారు.కిడ్నీ మార్పిడికి అధిక ఖర్చు కావడంతో వారి కుటుంబ సభ్యులు దాతలు సహకారం కోరారు.ఈ విషయం తెలుసుకున్న గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి సేవా సంస్థ సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి,సోమవారం ఆయన వైద్య చికిత్స కోసం రూ.55 వేల రూ ఆర్థిక సాయన్ని,ముఖ్య అతిథులుగా విచ్చేసిన కొత్తపేట నియోజకవర్గ వైఎస్ఆర్సీపీ పరిశీలకులు పాటి శివకుమార్ కొత్తపేటనియోజకవర్గం టీడీపీ యువనాయకులు బొక్కా ప్రసాద్ చేతులు మీదుగా అందజేశారు.గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ చేస్తున్న ప్రతి సేవాకర్యాక్రమానికి పెద్దమొత్తంలో సహాయం అందజేస్తున్న జి.ఎమ్.కె చారుటబుల్ ట్రస్ట్ ఛైర్మెన్ గుత్తుల మీరాకుమార్,అధ్యక్షులు కట్టా భాస్కర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసారు.కుల మత, ప్రాంతాలకు అతీతంగా ఉభయారాష్ట్రాల్లో ఆపదలో వున్న నిరుపేదలకు ఆర్థిక సహాయం చేసి ఆదుకునే గల్ఫ్ శెట్టిబలిజ యువశక్తి సేవాసంస్థ చేసిన ఈసహాయం దూనబోయిన వెంకటేశ్వరరావు కుటుంబానికి ఆశాకిరణంగా మారిందని స్థానికులు గల్ఫ్ శెట్టి బలిజ యువశక్తి సేవాసంస్థ సభ్యులకు అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సంస్థ అకౌంటెంట్ గుబ్బల శ్రీనివాస్,సభ్యులు డా.కుడిపూడి రాంబాబు,కోట నాగరాజు,బైరిశెట్టి వెంకటరమణ,దొమ్మేటి రాము,కవురు నరసింహాస్వామి,కూడుపూడి ఏకంబారేశ్వరరావు,పిల్లి రమేష్,పిల్లి సూరిబాబు,ముషిని వెంకటరమణ,కముజు గోపి,ఇళ్ల రామ సుబ్రమణ్యం,ఇళ్ల వీరబాబు,తదితరులు పాల్గొన్నారు.

## కల్తీ పాల ఘటనలో ఒకరు మృతి ఒకరు ఆరోగ్యంగా డిశ్చార్జి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్ మార్చి 23:** నగరంలో అనూరియా కేసులపై తాజా వైద్య పరిస్థితి నగర పరిధిలో నమోదైన అనూరియా కేసులపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగి స్తున్నారు.సోమవారం నమోదైన వివరాలను జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా. కె. వెంకటేశ్వరరావు వెల్లడించారు. కిమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న 76 సంవత్సరాల వయస్సు గల జి. వెంకటేశ్వ రరావు గారి ఆరోగ్య పరిస్థితి మెరుగుపడటంతో వైద్యులు ఈ రోజు ఆయనను డిశ్చార్జ్ చేశారు. ఆయన ఆరోగ్యం ప్రస్తుతం స్థిరంగా ఉందని వైద్యులు తెలిపారు. ఆదివారం రాత్రి పిచ్చుక నాగేశ్వరావు 72 సంవత్సరాలు మృతి చెందగా, కల్తీ పాల ఘటనలో ఇంతవరకు 16 మంది మృతి చెందారు. ప్రస్తుతం ఇద్దరు చిన్నారులు రెయిన్బో లో వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతున్నారు. వారికి అవసరమైన సమగ్ర వైద్య సేవలు అందిస్తున్నామని, వారి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వైద్యులు వెల్లడించారు .

## కోరుకొండలో లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ..





- 66 మందికి 40 లక్షల ఆర్థిక సాయం అందజేసిన ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ..

**కోరుకొండ, పెన్ పవర్, మార్చి 23:**నిరుపేదల ఆరోగ్య భద్రతకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని రాజానగరం శాసనసభ్యులు బత్తుల బలరామకృష్ణ అన్నారు. సోమవారం కోరుకొండ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎం ఆర్ ఎఫ్) చెక్కులను లబ్ధిదారులకు ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ పంపిణీ చేశారు.వీరితో పాటు జనసేన పార్టీ నా సేన కోసం నా వంతు రాష్ట్ర కమిటీ కో ఆర్డినేటర్ బత్తుల వెంకటలక్ష్మి లబ్ధిదారులకు అందజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ, నియోజకవర్గంలో అనారోగ్యం పాలై ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న ప్రతి ఒక్కరినీ ఆదుకుంటామని హామీ ఇచ్చారు.గతంలో దరఖాస్తు చేసుకుని పెండింగ్‌లో ఉన్న ఫైళ్లను వెలికితీసి, త్వరితగతిన నిధులు మంజూరయ్యేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

మొత్తం 66 మంది లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేశామని, మంజూరైన మొత్తం: సుమారు 40 లక్షల రూపాయలు అని తెలియజేశారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నాం. అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ ఫలాలు అందేలా చూస్తాం,“ అని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు అడపా శ్రీనివాస్, మేడిశెట్టి శివరాం, చిట్టి బ్రోలు సత్తిబాబు,యర్రంశెట్టి పోలారావు,జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఆశ వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలుగా గొల్లవిల్లి గంగారత్నం నియమకం



**గండేపల్లి, పెన్ పవర్ మార్చ్ 23:-** ఆశ వర్కర్ల యూనియన్ గండేపల్లి మండలం అధ్యక్షురాలుగా గొల్లవిల్లి గంగారత్నము ను ఆర్ టి జయు రాష్ట్ర అధ్యక్షులు పులి ప్రసాద్ నియమించారు గండేపల్లి మెయిన్ రోడ్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి సభను ప్రారంభించారు శ్రీ పులి ప్రసాద్ మాట్లాడుతూ రిపబ్లికన్ ట్రేడ్ యూనియన్ కి అనుబంధమైన ఆశా వర్కర్ల సమస్యలపై ఉద్యమించడానికి కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది గ్రామ ఆరోగ్య వ్యవస్థకు ప్రభుత్వానికి మధ్య వారిదిగా పనిచేస్తూ ముఖ్యంగా మాత శిశు మరణాలను తగ్గించడంలో కీలక పాత్ర వహిస్తూ గ్రామీణ ప్రాంతంలో ప్రజల ఆరోగ్య వివరాలు తెలుసుకుని ఎప్పటికప్పుడు ప్రభుత్వానికి సమాచార అందించే ఆరోగ్య వారదులు. ఆశా కార్యకర్తలు గర్భిణీలకు మందులు అందించడంలో కీలకపాత్ర వహిస్తున్నారు అటువంటి ఆశ లు వేతన స్థిరీకరణకు నోచుకోని వర్కర్లు అని సర్వేల పేరిట అదనపు భారం మోస్తున్నారు అని అన్నారు ఆశ కార్యకర్తలు గర్భిణీ స్త్రీలను గుర్తించడం వారికి నెల నెల టీకాలు వేయించడం ప్రభుత్వ ఆసుపత్రులకు తీసుకువెళ్లి పరీక్షలు నిర్వహించడం పారిశుద్ధ్యం మరియు ప్రభుత్వం అందించే ఇతర సేవలు వంటి ఆరోగ్య మరియు ఆరోగ్య సంబంధిత సేవలకు ప్రజల ప్రాక్యాతన సులభతరం చేయడం గ్రామ ఆరోగ్యం పరిశుభ్రం తరహా పరిహారం లేకుండా భారతదేశంలో ఆశ వర్కర్లు గౌరవం మరియు న్యాయం అనువదించబడినది వారి మొదటి సంప్రదింపు సంరక్షణ అందిస్తారు ప్రాథమిక ఔషధాలను అందిస్తారు జనన సంసిద్ధత మరియు తల్లిపాలు వంటి సమస్యలపై మహిళలకు సలహాలు ఇస్తారు ఆశా కార్యకర్తలు అంటే ప్రజలను ఆరోగ్య వ్యవస్థతో అనుసంధానించడంలో సహాయపడడానికి స్వచ్ఛందంగా పనిచేసే శిక్షణ పొందిన స్థానిక మహిళలు అవగాహన పెంచడం ఆరోగ్య సంరక్షణ వంటి పనులు చేస్తున్న వారికి సరైనటువంటి గుర్తింపు ప్రభుత్వాలు ఇవ్వడం లేదు ఆశ వర్కర్లకు నెలకు 26 వేల రూపాయలు జీతం ఇవ్వాలని పులి ప్రసాద్ అన్నారు మండల మండల అధ్యక్షురాలుగా నియమితులైన గంగారత్నం మాట్లాడుతూ నేను గత 20 సంవత్సరాలు నుండి ఆశ వర్కర్ గా పని చేస్తున్నాను ట్రైనింగులు పొందినాను ఆశ వర్కర్లు ఏ విధమైన సమస్యలు ఎదుర్కొంటున్నారు వాటిపై నాకు పూర్తి అవగాహన ఉన్నది వాటిని కోసం నిరంతరం పోరాటం చేస్తానని నన్ను మండల అధ్యక్షురాలుగా నియమించిన పులి ప్రసాద్ నొక్కు భాగ్యవతులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గుర్రాల లక్ష్మి మేడపాటి బొల్లాలు గుర్రం జయప్రద మచ్చ సత్యవతి తదితరులు పాల్గొన్నారు